# హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 157 | పేజీలు : 08 | సోమవారం | 15-06-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## వర్షాలు, ప్రకృతి విపత్తులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష



### అధికారులకు కీలక ఆదేశాలు

**వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం**

**ప్రాజెక్టుల నిర్వహణ మాన్యువల్ ప్రకారం జరగాలని ఆదేశాలు**

హైదరాబాద్ పల్స్,డెస్క్

వర్షాల నేపథ్యంలో ప్రాజెక్టుల దగ్గర పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రాజెక్ట్?ల నిర్వహణ మాన్యువల్ ప్రకారం జరగాలని, ప్రాజెక్ట్ ల సీఈలు , ఎస్.ఈలు ఈ సీజన్?లో స్థానికంగా ఉండాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఇంజినీర్లు ప్రాజెక్ట్?లు వదిలి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎం.సీ.ఆర్.హెచ్.ఆర్డీ బోధీ పెవిలియన్ లో వర్షాలు, ప్రకృతి విపత్తులపైన ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు, డీజీపీ సి.వి. ఆనంద్, ఇరిగేషన్, మెట్రో వాటర్ బోర్డు, ఆర్.డబ్ల్యూ.ఎస్ కార్యదర్శులు, కమీషనర్లు, ముఖ్య అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టుల మెయింటెన్స్,గేట్ల మరమ్మతులకు నిధులను తక్షణమే నిధులు విడుదల చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వర్షం సమయంలో ట్రాఫిక్ ఉన్నతాధికారుల నుంచి కింద స్థాయి సిబ్బంది వరకు రోడ్ల పైన ఉండాల్సిందే అని అవసరం అయితే తాను కూడా రోడ్ల పైకి వస్తానని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వర్షం వల్ల ట్రాఫిక్ జామ్ అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇరిగేషన్,మెట్రో వాటర్ బోర్డు, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు సమన్వయంతో పని చేయాలి అని సూచించారు.

విద్యుత్‌శాఖ పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలి

జూన్ 1న జరిగిన సమీక్షలో వర్షాలపై తాను ముందస్తు సూచనలు ఇచ్చానని, జూన్ 9న భారీ వర్షం పడినప్పటికీ ఆ సమయంలో అధికారులు సరిగా పని చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. వర్షం సమయంలో క్యూర్ ఏరియాలో మునిసిపల్, పోలీస్, అధికారుల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపించిందన్నారు. వర్షం వచ్చినప్పుడు వాటర్ లాగింగ్ పాయింట్స్, బ్లాక్ స్పాట్స్, ట్రాఫిక్ జామ్ ఏర్పడే ప్రాంతాల డేటా ఆధారంగా పని చేయాలి

## మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడిచింది రేవంత్ రెడ్డే: కేటీఆర్

**మీనాక్షి నటరాజన్‌పై రేవంత్ కుట్ర అంటూ కేటీఆర్ వ్యాఖ్యలు**

**ఆమెకు రాజ్యసభ సీటు రాకుండా బీజేపీతో రేవంత్ కుమ్మక్కయ్యారని ఆరోపణ**

**కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శలు**

**ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక రావడం ఖాయమని జోస్యం**

**ఓటర్ల జాబితాపై అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపు**

హైదరాబాద్ పల్స్,డెస్క్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. సొంత పార్టీ నేత, రాహుల్ గాంధీకి సన్నిహితురాలైన మీనాక్షి నటరాజన్‌కు రేవంత్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని, ఆమెపై తప్పుడు కేసు బనాయించి వేధించారని

## ఫ్రాన్స్‌లో మోదీ పర్యటన..

**మేక్రాన్‌తో కలిసి చారిత్రక 'విల్లా కెర్లియోస్' సందర్శన**

హైదరాబాద్ పల్స్,డెస్క్



ప్రధాని నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఆదివారం ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో ఉన్న చారిత్రక 'విల్లా కెర్లియోస్'ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు తేలికపాటి సంభాషణలో మునిగిపోయారు. విల్లాను కలియతిరుగుతూ ఆత్మీయంగా మాట్లాడుకున్నారు.విల్లా కెరిలోస్ అనేది 20వ శతాబ్దం ప్రారంభంలో నిర్మించిన ఒక అసాధారణమైన హౌస్ మ్యూజియం. క్రీస్తుపూర్వం 2వ శతాబ్దానికి చెందిన ఒక ప్రాచీన గ్రీకు ఉన్నత కుటుంబ నివాసాన్ని నమూనాగా తీసుకుని, ఎంతో నిశితంగా ఆధునిక కాలంలో దీన్ని పునఃసృష్టించారు. ఫ్రాన్స్‌లోని ఫ్రెంచ్ రివేరా తీరంలో, నైస్ మరియు మొనాకో నగరాల మధ్య ఉన్న బ్యూలీ-సర్-మెర్ అనే ప్రాంతంలో ఈ విల్లా ఉంది. మధ్యధరా సముద్రానికి అభిముఖంగా ఒక రాతి ద్వీపకల్పంపై కొలువై ఉన్న ఈ భవనం, ప్రస్తుతం చారిత్రక కట్టడంగా

## మా ఫేస్‌బుక్ పేజీని బ్లాక్ చేశారు..

**కూటమి ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం**

**సోషల్ మీడియాలో కనిపించని వైసీపీ అధికారిక ఫేస్‌బుక్ పేజీ**

**చంద్రబాబు ప్రభుత్వంపై జగన్ తీవ్ర ఆరోపణలు**

**ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే ఈ చర్యలన్న జగన్**

**పేజీని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్**

**న్యాయపరంగా పోరాడతామని స్పష్టీకరణ**



హైదరాబాద్ పల్స్,డెస్క్

వైసీపీ అధినేత జగన్ ఏపీ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తమ పార్టీ అధికారిక ఫేస్‌బుక్ పేజీని భారతదేశంలో కనిపించకుండా చేశారని, ఇది ప్రతిపక్షాల గొంతు నొక్కే చర్యేనని ఆయన

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం... పికప్ వ్యాన్ బావిలో పడి 8 మంది మృతి



హైదరాబాద్ పల్స్,డెస్క్


మహారాష్ట్రలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. షోలాపూర్ జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న ఓ పికప్ వ్యాన్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 8 మంది మృతి చెందినట్లు పోలీసులు ఆదివారం వెల్లడించారు. మృతుల్లో నలుగురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. పోలీసులు

## మోదీని విమర్శించే నెపంతో ప్రజల విజయాలను రాహుల్ తక్కువ చేసి మాట్లాడుతున్నారు: నిర్మల సీతారామన్

**భారతదేశానికి ఎలాంటి సంక్షోభం లేదు**

**కానీ రాహుల్ ప్రజల్లో భయాలు సృష్టిస్తున్నారు**

**కాంగ్రెస్ అగ్రనేతపై మండిపడిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**



హైదరాబాద్ పల్స్,డెస్క్

: ప్రధాని నరేంద్ర మోదీని విమర్శించే క్రమంలో రాహుల్ గాంధీ, దేశ ప్రజలు సాధించిన విజయాలను తక్కువ చేసి మాట్లాడుతున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దేశంలో ఎలాంటి సంక్షోభం లేకపోయినా, రాహుల్ గాంధీ ఊహాజనిత భయాలను సృష్టిస్తున్నారని ఆమె మండిపడ్డారు. లోక్‌సభలో మాట్లాడిన ప్రతిసారీ దేశంలో అన్ని వ్యవస్థలూ కుప్పకూలిపోయినట్లు చిత్రీకరించే

## అమరావతి పనులు ఆగలేదు..

**జోరుగా సాగుతున్నాయి: మంత్రి లోకేశ్**

హైదరాబాద్ పల్స్,డెస్క్



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు శరవేగంగా, ఎక్కడా విరామం లేకుండా కొనసాగుతున్నాయని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. రాజధాని పనులు ఆగిపోయాయని, చిన్న వర్షానికే మునిగిపోతోందని కొందరు చేస్తున్న విష ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు నిర్మాణ పనుల పురోగతిని చూపిస్తూ ఆయన తన 'ఎక్స్'

## 'సర్' పేరుతో మోదీ సర్కార్ ప్రతిపక్షాల ఓట్లు తీసేస్తోంది.. హరీశ్‌రావు ధ్వజం



హైదరాబాద్ పల్స్,డెస్క్

హనుమకొండ: కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం 'సర్'పేరుతో ప్రతిపక్షాల ఓట్లు తీసేస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సర్'పై మనం అప్రమత్తంగా ఉంటే ఏం కాదని చెప్పుకొచ్చారు. ఆదివారం హనుమకొండలో హరీశ్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. 'సర్'పై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. 'సర్' పై చాలా జాగ్రత్తగా ఉంటేనే గ్రేటర్ వరంగల్ ఎన్నికల్లో విజయం సాధిస్తామని పేర్కొన్నారు.

## శాసనసభ రద్దు చేయండి..

**సీఎం రేవంత్‌కి బీజేపీ ఎంపీ రఘునందర్ రావు సవాల్**

హైదరాబాద్ పల్స్,డెస్క్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేత కావడం లేదని మెదక్ ఎంపీ, బీజేపీ నేత ఎం.రఘునందర్ రావు మండిపడ్డారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి గురించి అనవసరంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మెదక్‌లో ఎంపీ

## నేటి నుంచి కవిత సింగరేణి బాయిబాట



## పడవ ప్రమాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి... రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటన

**పల్నాడు జిల్లాలో కృష్ణా నదిలో పడవ బోల్తా**

**ప్రమాదంలో నలుగురు మృతి, ఆరుగురు సురక్షితం**

**మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం ప్రకటించిన ప్రభుత్వం**

**సంఘటనపై ఉన్నత స్థాయి విచారణకు సీఎం చంద్రబాబు ఆదేశం**



# మా ఫేస్‌బుక్ పేజీని బ్లాక్ చేశారు..

మొదటి పేజీ తరువాయి

ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే కక్షపూరితంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ ఏడాది ప్రారంభంలో తమ పార్టీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను తొలగించారని, ఇప్పుడు ఫేస్‌బుక్ పేజీని లక్ష్యంగా చేసుకున్నారని జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. "ఇది కేవలం వైసీపీపై జరిగిన దాడి కాదు. ప్రజాస్వామ్య విలువలు, భావప్రకటనా స్వేచ్ఛపై జరిగిన దాడి" అని ఆయన పేర్కొన్నారు. ఇలా ప్రతిపక్ష పార్టీ అధికారిక ఖాతాలను నిలిపివేయడం ప్రమాదకరమని, ఇది పూర్తిగా అప్రజాస్వామికమని అన్నారు. అమరావతి రాజధాని ఖర్చులు, డీఎస్సీ ప్రక్రియలో అవకతవకలు, టీటీడీ నెయ్యి టెండర్లు వంటి అంశాలపై ఆధారాలతో సహా అవినీతిని బయటపెడుతుండటంతోనే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు దిగుతోందని జగన్ ఆరోపించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలపై న్యాయపరంగా, రాజ్యాంగబద్ధంగా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. బెదిరింపులు, సెన్సార్‌షిప్‌తో తమ గొంతును అణచివేయలేరని, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడంలో వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెప్పారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడేందుకు, తమ ఫేస్‌బుక్ పేజీని తక్షణమే పునరుద్ధరించాలని జగన్ డిమాండ్ చేశారు.

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం...

మొదటి పేజీ తరువాయి

అందించిన ప్రాథమిక వివరాల ప్రకారం, మృతులంతా పండరీపూర్ తాలూకా రంజని గ్రామానికి చెందిన సాగర్ చౌగులే కుటుంబ సభ్యులు, బంధువులుగా గుర్తించారు. వీరంతా మాల్వాడ్‌లోని ఆలయంలో దర్శనం పూర్తిచేసుకుని తిరిగి తమ స్వగ్రామానికి వెళుతుండగా మాల్వాడ్-పండరీపూర్ మార్గంలో ఈ విషాదం జరిగింది. తాండూల్వాడి సమీపంలోకి రాగానే వాహనం అదుపుతప్పి బావిలోకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన బావికి ఎలాంటి రక్షణ గోడ లేకపోవడమే ఇంతటి ఘోరానికి ప్రధాన కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై ఎన్‌సీపీ (శరద్ పవార్) ఎమ్మెల్యే రోహిత్ పవార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే సహాయం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా పర్యవేక్షక మంత్రి జయకుమార్ గోర్ మాట్లాడుతూ.. బావికి రక్షణ గోడ లేకపోవడంపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక యంత్రాంగం సహాయక చర్యలను పర్యవేక్షిస్తోంది.

# ఫ్రాన్స్‌లో మోదీ పర్యటన..

మొదటి పేజీ తరువాయి

వర్గీకరించబడింది. దీని యాజమాన్య హక్కులను 'ఇన్‌స్టిట్యూట్ డి ఫ్రాన్స్' కలిగి ఉంది. అంతకుముందు, నీస్‌లో జరిగిన 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమాన్ని మోదీ, మేక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్‌లో సంస్కరణల వేగం తగ్గబోదని స్పష్టం చేశారు. దేశంలోని స్టార్టప్ వ్యవస్థ మరింత విస్తరణకు సిద్ధంగా ఉందన్నారు. గత 11-12 ఏళ్లలో బలమైన ఆవిష్కరణల వ్యవస్థను నిర్మించుకున్నామని, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా భారత్ అవతరించిందని గుర్తు చేశారు. ప్రపంచ సవాళ్లకు సాంకేతిక పరిష్కారాలు అభివృద్ధి చేసేందుకు తమతో కలిసి పనిచేయాలని ప్రపంచ ఆవిష్కర్తలను ఆయన ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరుకావడం ఫ్రాన్స్‌కు ఎంతో గౌరవకారణమని అధ్యక్షుడు మేక్రాన్ అన్నారు. భారత నేతగా 12 ఏళ్లు పూర్తి చేసుకున్నందుకు మోదీని అభినందించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ పాత్రను ఆయన ప్రశంసించారు. అధ్యక్షుడు మేక్రాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ శనివారం ఫ్రాన్స్ చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఇరు నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై సమీక్ష జరపనున్నారు. ఈ కార్యక్రమానికి ముందు మోదీ పలువురు ఇన్వెస్టర్లు, వెంచర్ క్యాపిటల్ అధిపతులతో కూడా సమావేశమయ్యారు.

# శాసనసభ రద్దు చేయండి..

మొదటి పేజీ తరువాయి



రఘునందన్ రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి శాసనసభను రద్దు చేస్తే, రాష్ట్రంలో గెలిచిన 8 మంది బీజేపీ ఎంపీలు రాజీనామా చేయడానికి సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. మీకు దమ్ముంటే అసెంబ్లీని రద్దు చేయండి.. 8 మంది బీజేపీ ఎంపీలం రాజీనామా చేస్తామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ఆయన సవాల్ విసిరారు. మీ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు రాజీనామా అవసరం లేదని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. కేవలం అసెంబ్లీ మాత్రమే రద్దు చేయ్యాలని సీఎం రేవంత్ రెడ్డికి స్పష్టం చేశారు. అనంతరం ప్రజాక్షేత్రంలోకి పోదామని తెలంగాణ సీఎంకు స్పష్టం చేశారు. రాష్ట్రంలో కల్లాల్లోని ధాన్యం పోక.. బ్యాంకుల్లో నగదు రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడితున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి నుంచి స్పందన లేదన్నారు. నరేంద్ర మోడీ వచ్చినప్పటి నుంచి.. కేంద్ర పథకాలతోనే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందని వ్యాఖ్యానించారు. ప్రగల్బాలు పలకడం కాదు చేతనైతే తన సవాల్ స్వీకరించాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఎం.రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

# మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడిచింది రేవంత్ రెడ్డే: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

విమర్శించారు. ఆమెకు మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ సీటు రాకుండా అడ్డుకునేందుకు బీజేపీతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. ఆదివారం ఖైరతాబాద్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి అవినీతి, భూ ఒప్పందాలపై మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని, దీనికి ప్రతీకారంగానే హైదరాబాద్‌లో ఆమెపై తప్పుడు కేసు పెట్టించారని అన్నారు. సొంత పార్టీ నేతలనే వెన్నుపోటు పొడిచే నైజం రేవంత్ రెడ్డిదని ఆయన దుయ్యబట్టారు. హిట్లర్ తన ఆదర్శం అని సీఎం చెప్పడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలనను 'అట్టర్ ఫ్లాప్ సినిమా'గా అభివర్ణించిన కేటీఆర్, ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైందని, కనీసం 4,000 ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని ప్రశ్నించారు. రూ.4,000 నిరుద్యోగ భృతి హామీని కూడా విస్మరించారని మండిపడ్డారు. కోటి మంది మహిళలను లక్షాధికారులను చేశామని నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక రావడం ఖాయమని కేటీఆర్ జోస్యం చెప్పారు. ప్రజాతీర్పును ధిక్కరించి దానం నాగేందర్ కాంగ్రెస్‌లోకి ఫిరాయించడమే దీనికి కారణమని స్పష్టం చేశారు. జూన్ 25 నుంచి జరిగే ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని, డిజిటల్ సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

# అమరావతి పనులు ఆగలేదు..

మొదటి పేజీ తరువాయి

(ట్విట్టర్) ఖాతాలో ఒక వీడియోను పోస్ట్ చేశారు. "అమరావతిలో పనులు ఏమాత్రం ఆగడం లేదు. వర్షం కురిస్తే మునిగిపోయిందంటూ కొందరు ప్రచారం చేస్తున్నారు. కానీ, నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. రాజధానిలో ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు, ప్రధాన రహదారులు, రిజర్వాయర్ల పనులు వేగంగా జరుగుతున్నాయి. వీటితో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం నిర్మిస్తున్న టవర్లు, మంత్రుల బంగ్లాల నిర్మాణాలు కూడా చురుగ్గా సాగుతున్నాయి. ఇకనైనా విష ప్రచారాన్ని ఆపండి" అని చెప్పిన ఓ వీడియోను మంత్రి లోకేశ్ 'ఎక్స్' ద్వారా పంచుకున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను వీడియో రూపంలో ప్రజల ముందు ఉంచి, అమరావతిపై జరుగుతున్న దుష్ప్రచారానికి మంత్రి లోకేశ్ గట్టిగా బదులిచ్చారు.

# 'సర్' పేరుతో మోదీ సర్కార్ ప్రతిపక్షాల ఓట్లు తీసేస్తోంది.. హరీశ్‌రావు ధ్వజం

మొదటి పేజీ తరువాయి

రేవంత్‌రెడ్డి ప్రభుత్వ దుర్మార్గాలపై కొట్లాడుతున్నాం..

కాంగ్రెస్ పోవాలే.. కేసీఆర్ అధికారంలోకి రావాలని జనం అంటున్నారని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. చట్టాలు, పోలీసులు చేయలేని పనిని కల్యాణలక్ష్మితో కేసీఆర్ చేశారని ప్రస్తావించారు. కల్యాణలక్ష్మితో బాల్య వివాహాలు ఆగిపోయాయని తెలిపారు. కేసీఆర్ సంక్షేమ పథకాల వెనక ఒక విజన్ ఉందని ఉద్ఘాటించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ దుర్మార్గాలపై రెండున్నరేళ్లుగా కొట్లాడుతున్నామని తెలిపారు. కార్యకర్తల అండదండలతోనే హైడ్రాలాంటి అరాచకాలపై పోరాడుతున్నామని చెప్పారు. పార్టీ కార్యకర్తల పిల్లల కోసం పుస్తకాలను పార్టీ నేతలు పంపిణీ చేయడం సంతోషకరమని హరీశ్‌రావు పేర్కొన్నారు.

కేసులు పెడితే భయపడబోం..

'హిట్లర్ చేసిన దురాగతాలకు జర్మనీ ప్రజలు ఇప్పటికీ క్షమాపణ చెబుతారు. కాంగ్రెస్ వాళ్లుకూడా రేవంత్ తప్పిదాలకు క్షమాపణ చెప్పాల్సి ఉంటుంది. హైదరాబాద్‌లో ఒక నియంత ఉంటే ఇక్కడొక నియంత ఉన్నారు. తెలంగాణలో కోట్ల రూపాయల బొగ్గు స్కాం జరిగింది. నన్ను భూపాలపల్లి బొగ్గుబావుల్లోకి వెళ్లనివ్వలేదు. బొగ్గు స్టాక్ ఉందా అంటే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నోరు విప్పడంలేదు. అక్రమాలపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. నాపై పది కేసులు పెట్టారు. కేసులు పెడితే భయపడబోం. కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తే... విచారణ జరపకుండా... దొంగకు తాళంచెవి ఇచ్చినట్లుగా రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. వడ్ల కొనుగోళ్లు జరగక ముందే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి యాడ్స్ ఇచ్చారు. రేవంత్‌రెడ్డి ఉంటే యాభైఏళ్ల దాకా కాంగ్రెస్ మొలకెత్తదు. పోలీసులు అక్రమ కేసులు పెడితే ఊరుకోం. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. బీఆర్ఎస్‌కు 88స్థానాలు వస్తాయని సర్వేలు చెబుతున్నాయి' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# నేటి నుంచి కవిత సింగరేణి బాయిబాట

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత.. సింగరేణి ప్రాంత ప్రజలు, కార్మికులకు చేరువయ్యేందుకు సోమవారం నుంచి బాయిబాట కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ నెల 20వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. బాయిబాట మొదటి విడతలో ఆరు రోజుల్లో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో కవిత పర్యటించనున్నారు. అందులో సోమవారం చెన్నూరు అసెంబ్లీ నియోజక వర్గంలోని మందమర్రి బొగ్గు గనుల ప్రాంతంలో పర్యటిస్తారు. 16న మంచిర్యాల నియోజకవర్గంలోని శ్రీరాంపూర్ పరిధిలో, 17న రామగుండం నియోజకవర్గంలోని ఆర్‌జీ-1 ప్రాంతంలో, 18న రామగుండం నియోజకవర్గంలోని ఆర్‌జీ-2 ప్రాంతాలకు వెళ్లనున్నారు. 19న మంథని నియోజకవర్గంలోని అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్, ఆర్‌జీ-3 ప్రాంతంలో, 20న భూపాలపల్లి నియోజకవర్గంలోని బొగ్గు గనులు, ఓపెన్ కాస్ట్ గనులవద్ద పర్యటించి సింగరేణి కార్మికులతో కవిత సమావేశం కానున్నట్లు టీఆర్ఎస్ ప్రతినిదులు వెల్లడించారు.

# వర్షాలు, ప్రకృతి విపత్తులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

మొదటి పేజీ తరువాయి

అని సూచించారు. విద్యుత్ శాఖ పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలి అని స్పష్టం చేశారు.

ఫీల్డ్‌లో ఉండని అధికారులపై కఠిన చర్యలు

ఫీల్డ్‌లో ఉండని అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని, వర్షం సమయంలో ట్రాఫిక్ ఉన్నతాధికారుల నుంచి కింద స్థాయి సిబ్బంది వరకు రోడ్ల పైన ఉండాల్సిందే అని అన్నారు. అవసరం అయితే తాను కూడా రోడ్ పైకి వస్తానన్నారు. వర్షం వల్ల ట్రాఫిక్ జామ్ అయితే కఠిన చర్యలు తప్పవన్నారు. మానవ తప్పిదాల వల్ల సమస్యలు వస్తే సహించేది లేదన్నారు. ట్రాఫిక్ డిపార్ట్మెంట్ లో తక్షణమే ఖాళీ లు పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రైతు వేదికలను యూరియా పంపిణీ కోసం ఉపయోగించు కోవాలి అని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రైతు వేదికలో యూరియా పంపిణీ బాధ్యతను స్థానిక అగ్రికల్చర్ అధికారికి అప్పగించాలన్నారు. యూరియా పంపిణీ లో రెవిన్యూ సిబ్బందిని భాగస్వామ్యం చేయాలని స్పష్టం చేశారు.

# మోదీని విమర్శించే నెపంతో ప్రజల విజయాలను రాహుల్ తక్కువ చేసి మాట్లాడుతున్నారు: నిర్మల సీతారామన్

మొదటి పేజీ తరువాయి

ప్రయత్నం చేస్తుంటారని విమర్శించారు. కరోనా, పశ్చిమాసియా సంక్షోభం వంటి సవాళ్లు ఎదురైనా భారత్ అద్భుతమైన ప్రగతిని సాధించిందని నిర్మలా తెలిపారు. అయినా రాహుల్ గాంధీ ఉద్దేశపూర్వకంగా వాటిని విస్మరిస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం బెంగళూరులో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప సమావేశంలో పాల్గొన్న ఆమె రాహుల్?పై తీవ్ర విమర్శలు చేశారు. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఇంధన సరఫరాకు ఆటంకాలు, అవి ప్రపంచ వాణిజ్యపై చూపే ప్రభావాన్ని నిర్మలా సీతారామన్ వివరిస్తూ, ఈ సవాళ్లు కేవలం ముడిచమురు, ఎల్‌పీజీ ధరల హెచ్చుతగ్గులకే పరిమితం కాలేదని అన్నారు. "ఈ సవాళ్లు ముడి చమురు, ఎల్‌పీజీ ధరలపైనే కాకుండా అంతర్జాతీయ షిప్పింగ్ (రవాణా)పై కూడా ప్రభావం చూపుతాయి. యుద్ధ వాతావరణం ఉన్న ప్రాంతాల గుండా ఓడలను పంపడానికి షిప్పింగ్ కంపెనీలు వెనుకాడతాయి. ఓడలపై దాడులు జరిగే ప్రమాదం ఉన్నందున ఇన్సూరెన్స్? ప్రీమియంలు పెరుగుతాయి. సరకు రవాణా చేసే ఓడ ఖాళీగా ఉన్నా, ముడి చమురుతో ఉన్నా బీమా ఖర్చులు మాత్రం గణనీయంగా పెరగడం ఖాయం. అయినప్పటికీ దేశానికి ఇంధన సరఫరా నిరంతరం అందేలా చూడడం కోసం చివరికి ఆ ఖర్చులన్నింటినీ భరించాల్సి ఉంటుంది. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ మోదీ సర్కార్? మన ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఇంధన సరఫరా జరిగేలా చూసింది. కానీ దురదృష్టవశాత్తు వీటిలో ఏదీ ప్రతిపక్ష నేతకు పట్టడం లేదు" అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇక మోదీ 12 ఏళ్ల పాలన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కొనసాగిందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఆయన పాలనలో దేశంలో పేదరికం తగ్గిందని, ఇంటింటికీ మంచి నీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, ఉచిత ఎల్?పీజీ కనెక్షన్లు, ఆహార భద్రత కార్యక్రమాలు చేరేలా చూశామని పేర్కొన్నారు. మోదీ 12 ఏళ్ల పాలనాకాలంలో 25 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారని చెప్పారు. 2013-14లో దేశంలో తీవ్రమైన పేదరికం 29.17 శాతం ఉండగా, అది ఇప్పుడు 11.28 శాతానికి తగ్గిందన్నారు. గ్రామీణ పారిశుద్ధ్య కార్యక్రమాల కింద 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించి, నూటికి నూరు శాతం కవరేజీ సాధించామని పేర్కొన్నారు. అలాగే జన్? ధన్ ఖాతాలు, ఆధార్, మొబైల్ కనెక్టివిటీని, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రెక్చర్‌ను అభివృద్ధి చేశామని తెలిపారు. దీని వల్ల నేడు దేశంలో 58 కోట్ల జన్‌ధన్ ఖాతాలు, 144 కోట్లు ఆధార్ గుర్తింపు కార్డులు, 125 కోట్ల మొబైల్ కనెక్షన్లు ఉన్నాయని గుర్తు చేశారు. యూపీఐ డిజిటల్ లావాదేవీలకు ప్రపంచస్థాయి నమూనాగా మారిందని అన్నారు. విజన్ 2047ను ప్రస్తావిస్తూ, "దీనిని సాధించడానికి ఇంకా 21 ఏళ్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఇది చాలా సుదూరంగా కనిపించవచ్చు. కానీ దీనిని సాధించడానికి మనమంతా కృషి చేయాలి. తద్వారా సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ స్ఫూర్తితో 2047 నాటికి మన దేశం వికసిత్ భారత్?ను సాధించగలం" అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

# పడవ ప్రమాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి... రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటన

మొదటి పేజీ తరువాయి



పల్నాడు జిల్లా కోనూరు సమీపంలో కృష్ణా నదిలో పడవ బోల్తా పడి నలుగురు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం సింగపూర్ పర్యటనలో ఉన్న ఆయన, ఈ దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో ఫోన్‌లో సమీక్ష నిర్వహించారు. మృతుల కుటుంబాలకు తక్షణ సహాయంగా రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఈ ప్రమాదంపై రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులతో కూడిన బృందంతో పూర్తి స్థాయి విచారణ జరిపించాలని సీఎం ఆదేశించారు. సహాయక చర్యలు, తదుపరి కార్యక్రమాలను పర్యవేక్షించే బాధ్యతను విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రఖర్ జైన్, సమాచార శాఖ డైరెక్టర్ విశ్వనాథ్, జిల్లా కలెక్టర్‌కు అప్పగించారు. పడవలో ప్రయాణిస్తున్న మిగతా ఆరుగురు సురక్షితంగా ఉన్నారని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను గుర్తించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# విద్యా నాణ్యతే లక్ష్యం.. తెలంగాణ పాఠశాలలు పునఃప్రారంభం....

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14, తెలంగాణ బ్యూరో :** జూన్ 15, 2026 నుంచి తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థలు, రెసిడెన్షియల్, మోడల్, కేజీబీవీ, ఎయిడెడ్ పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతున్నాయి. దాదాపు 50 రోజుల వేసవి విరామం అనంతరం విద్యార్థులు మళ్లీ పాఠశాలల బాట పడుతున్నారు. కొత్త విద్యా సంవత్సరానికి ప్రభుత్వం పలు విద్యా, సంక్షేమ కార్యక్రమాలతో శ్రీకారం చుట్టింది.




2026-27 విద్యా సంవత్సరానికి మొత్తం 227 పనిదినాలు నిర్దేశించడం ద్వారా విద్యార్థులకు సమృద్ధిగా బోధన సమయం లభించనుంది. నిరంతర మూల్యాంకన విధానంలో భాగంగా ఎఫ్.ఎ, ఎస్.ఎ పరీక్షల షెడ్యూల్‌ను ముందుగానే ప్రకటించడం విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగేందుకు దోహదపడుతుంది.

ఈ ఏడాది కూడా సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం, రాగిజావ పంపిణీ, ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫారాల పంపిణీ కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమాలు విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు ఆరోగ్య పరిరక్షణకు కూడా తోడ్పడనున్నాయి.

అయితే విద్యా వ్యవస్థ ముందున్న సవాళ్లను విస్మరించలేం. విద్యార్థుల్లో అభ్యాస లోటు, కొన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, డిజిటల్ విద్యలో అసమానతలు, విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలు ప్రధాన సవాళ్లుగా ఉన్నాయి. వీటిని అధిగమించేందుకు ప్రభుత్వం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజం సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది.

పాఠశాలల పునఃప్రారంభం కేవలం కొత్త తరగతుల ప్రారంభం మాత్రమే కాదు, ప్రతి విద్యార్థి కలలను సాకారం చేసే కొత్త అవకాశాలకు నాంది. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించి ఈ విద్యా సంవత్సరాన్ని విజయవంతంగా మలచుకోవాలి.

**వ్యాసకర్త : వేల్పుల మహేందర్,**
**ఎం.ఎస్‌సి.**
**ఎం.ఏ.ఎం.ఎడ్.**
**9912775834.**
**అధ్యాపకులు**
**సిద్దిపేట జిల్లా**



# టీడబ్ల్యూజేఎఫ్ పై విచ్ఛిన్నకర శక్తుల విశృంకల విష ప్రచారం

**పాత్రికేయుల పక్షాన పోరాడే వారిదే సంఘం**

**టీడబ్ల్యూజేఎఫ్ ఏ పార్టీకి,**

**పత్రికకు అనుబంధం కాదు**

**టీడబ్ల్యూజేఎఫ్‌పై జరుగుతున్న విష ప్రచారాలు - వాస్తవాలు ఇవే**

**హైదరాబాద్, జూన్ 14, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** జర్నలిస్టు మిత్రులకు, ఫెడరేషన్ సభ్యులకు నా హృదయపూర్వక నమస్కారాలు. ఇటీవల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ గురించి కొన్ని విచ్ఛిన్నకర శక్తులు, సంఘ వ్యతిరేక వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్న నేపథ్యంలో, వాస్తవాలను మీ ముందుంచాల్సిన బాధ్యత నాపై ఉంది.

**బలంగా టీడబ్ల్యూజేఎఫ్**

రాష్ట్రవ్యాప్తంగా మన ఫెడరేషన్ అత్యంత బలంగా కొనసాగుతోంది. జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మనం నిరంతరం పోరాడుతున్నాం. ఇప్పటికే 22 జిల్లాల్లో జిల్లా మహాసభలను విజయవంతంగా పూర్తి చేసుకున్నాం. జిల్లాల నుండి వచ్చిన సభ్యత్వ వివరాలతో కార్మిక శాఖకు వార్షిక నివేదికలను సమర్పించాం. మిగిలిన జిల్లాల మహాసభలు, రాష్ట్ర మహాసభలను కూడా అతి త్వరలో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నాం.

**మహాసభల ఆలస్యానికి కారణం**

సంఘానికి సంబంధించిన కొన్ని కోర్టు కేసులు, జర్నలిస్టుల అక్రెడిటేషన్ అంశాలపై జరుగుతున్న న్యాయపరమైన పోరాటాల దృష్ట్యా రాష్ట్ర మహాసభల నిర్వహణలో కొంత ఆలస్యం జరిగింది. ఇది కేవలం న్యాయపరమైన ప్రక్రియ మాత్రమే తప్ప, సంఘం బలహీనపడటం కాదు.

**తప్పుడు ప్రచారాలను నమ్మకండి**

"టీడబ్ల్యూజేఎఫ్ మాదేనని", "కార్మిక శాఖ గుర్తింపు మాకే వచ్చిందని" కొందరు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం. నిజంగా వారికి గుర్తింపు వచ్చి ఉంటే, ఆ పత్రాలను బహిరంగంగా చూపి ఉండేవారు, విజయోత్సవాలు చేసుకునేవారు. కానీ, అలాంటిదేమీ జరగలేదు. ఇది వారు చేస్తున్న అసత్య ప్రచారానికి నిదర్శనం.

**వ్యవస్థాపక అధ్యక్షుడిగా నా బాధ్యత**

ఈ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడిగా, తెలంగాణ జర్నలిస్టుల ఉద్యమంలో ప్రత్యక్షంగా పనిచేసిన వ్యక్తిని నేను. జర్నలిస్టు సమాజానికి నా ప్రస్థానం సుపరిచితమే. నన్ను అనామకుడిగా చూపించే ప్రయత్నాలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను.

**సంఘ విచ్ఛిన్నానికి కారణమైన వారి తీరు**

సంఘ బైలాకు విరుద్ధంగా, చట్టవిరుద్ధంగా నన్ను బహిష్కరించినట్లు ప్రకటించడం, బైలాలో లేని "యాక్టింగ్ ప్రెసిడెంట్" అనే పదవిని సృష్టించడం వంటి చర్యలతో వారు సంఘాన్ని తమ జేబు సంస్థలా మార్చుకోవాలని చూశారు. ఇటువంటి చర్యల వల్లే మనం న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చింది.

**కొనసాగుతున్న న్యాయపోరాటం**

టీడబ్ల్యూజేఎఫ్ పేరును దుర్వినియోగం చేయకుండా, సంఘం బ్యాంకు ఖాతాలను ఇతరులు వాడకుండా సివిల్ కోర్టులో కేసు వేశాం. అలాగే, అక్రెడిటేషన్ కమిటీల్లో మనకు అన్యాయం జరగడంపై హైకోర్టులో మూడు కేసులు దాఖలు చేశాం. కోర్టులో కేసులు నడుస్తుండగానే, "బహిష్కరణ" అంటూ వారు చేస్తున్న ప్రచారం న్యాయవ్యవస్థను కించపరచడమే. అవసరమైతే వారిపై కోర్టు ధిక్కరణ చర్యలను కూడా పరిశీలిస్తాం

**స్వచ్ఛందమే మన విధానం**

ఎవరినీ మభ్యపెట్టి సభ్యత్వం తీసుకోవాలని మనం ఎప్పుడూ కోరలేదు. నాయకత్వంపై విశ్వాసం ఉన్నవారు స్వచ్ఛందంగా వస్తారు, ఇదే ప్రజాస్వామ్య పద్ధతి. సంఘాన్ని విచ్ఛిన్నం చేసినవారితో తప్ప, నాకు ఎవరితోనూ వ్యక్తిగత శత్రుత్వం లేదు. సంఘం బాగు కోసం తిరిగి రావాలనుకునే వారందరినీ నేను మనస్ఫూర్తిగా స్వాగతిస్తాను.

**అనుబంధాలకు అతీతం**

టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి, ఏ పత్రికకు, ఏ యాజమాన్యానికి అనుబంధం కాదు. ఇది కేవలం జర్నలిస్టుల హక్కుల కోసం మాత్రమే పనిచేసే స్వతంత్ర వేదిక. తెలంగాణ ఉద్యమ సమయంలో ట్రేడ్ యూనియన్‌గా మనం ఎలా పోరాడామో, ఇప్పటికీ అదే నిబద్ధతతో ఉన్నాం. పదేళ్లు పదవులు అనుభవించి, సంఘాన్ని స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్న వారే నేడు మనపై విమర్శలు చేస్తున్నారు.

**తెలంగాణ చరిత్ర టీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావం**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందే తెలంగాణ జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవం, ప్రాంతీయ ఆకాంక్షల సాధన కోసం ఏర్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (రిజిస్ట్రేషన్. హెచ్ - 2843/2010) నేటి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) కు మూలం.తెలంగాణ ఉద్యమ సమయంలో ఆంధ్రప్రదేశ్ స్థాయి జర్నలిస్టు సంఘాలు ఉద్యమానికి దూరంగా ఉన్న సందర్భంలో, తెలంగాణ భావజాలం కలిగిన జర్నలిస్టులు ఏకమై ప్రత్యేక తెలంగాణ జర్నలిస్టుల వేదికగా టిడబ్ల్యూజేయూను ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక కార్యక్రమాలు, నిరసనలు, సమావేశాలు నిర్వహిస్తూ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు.నేడు టీడబ్ల్యూజేఎఫ్‌పై హక్కులు చెబుతున్న వారిలో చాలామంది ఆ సమయంలో తెలంగాణ ఉద్యమంలో గానీ, సంఘ నిర్మాణంలో గానీ భాగస్వాములు కాలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సంఘంలోకి వచ్చి పదవులు పొందిన కొందరు వ్యక్తులు, అనంతరం సంఘాన్ని ఒక రాజకీయ పార్టీకి లేదా ఒక మీడియా సంస్థకు అనుబంధంగా మార్చే ప్రయత్నాలు చేశారు.అలాంటి కుట్రలను వ్యతిరేకిస్తూ, సంఘ స్వతంత్రతను కాపాడేందుకు మేము పోరాడాం. అదే క్రమంలో సంఘాన్ని విచ్ఛిన్నం చేసే చర్యలకు వ్యతిరేకంగా న్యాయపోరాటం కూడా కొనసాగుతోంది.

టీడబ్ల్యూజేఎఫ్ చరిత్ర తెలంగాణ ఉద్యమ చరిత్రతో ముడిపడి ఉంది. ఈ సంఘం ఏ వ్యక్తి సొత్తు కాదు, ఏ రాజకీయ పార్టీ అనుబంధ సంస్థ కాదు. ఇది తెలంగాణ జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, గౌరవం కోసం ఏర్పడిన స్వతంత్ర ట్రేడ్ యూనియన్.

ఈ చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను జర్నలిస్టు సమాజం ఎప్పటికీ అంగీకరించదు

మన గెలుపు ఖాయం

వరెన్ని కుట్రలు చేసినా, ఎంతటి అవాస్తవాలను ప్రచారం చేసినా... ధర్మం, న్యాయం, చట్టం మన వైపే ఉన్నాయి. టీడబ్ల్యూజేఎఫ్ తన అసలు లక్ష్యాలతో, జర్నలిస్టుల సమస్యలపై అలుపెరగని పోరాటం కొనసాగిస్తుంది.విచ్ఛిన్నకర శక్తుల విష ప్రచారాలను నమ్మకండి. నిజాలు తెలుసుకోండి, సంఘాన్ని బలోపేతం చేయండి, జర్నలిస్టుల ఐక్యతను కాపాడండి.

జై జర్నలిస్టు!
జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి!!

మామిడి సోమయ్య
వ్యవస్థాపక అధ్యక్షుడు,
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్



# కాలం మారినా చెదరని అనుబంధం

**మూడున్నర దశాబ్దాల తర్వాత గురువుల సాక్షిగా కలిసిన పూర్వ విద్యార్థులు**

**హైదరాబాద్ పల్స్, జూన్ 14, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం పెరుమండ్ల సంకీస గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 1991-92 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. దాదాపు 35 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న సహపాఠులు ఆనాటి విద్యార్థి జీవితాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగ క్షణాలను పంచుకున్నారు. ఒకప్పుడు ఒకే తరగతి గదిలో కలిసి చదువుకున్న విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్నప్పటికీ, తమ మధ్య ఉన్న స్నేహబంధం ఏమాత్రం చెదరలేదని ఈ సందర్భంగా తెలిపారు. పాఠశాలలో గడిపిన మధుర జ్ఞాపకాలు, గురువుల బోధనలు, ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పరీక్షల అనుభవాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి జీవితానికి బాటలు వేసిన ఉపాధ్యాయులు గోపిరెడ్డి, పిచ్చిరెడ్డి, వీరయ్యలను ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి వారి సేవలను కొనియాడారు. గురువుల పట్ల గౌరవాన్ని చాటుతూ వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడం ప్రతి గురువుకూ గర్వకారణమని అన్నారు. ఎన్నో సంవత్సరాల తర్వాత కూడా తమను గుర్తుంచుకొని ఆహ్వానించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.



ఆత్మీయ పలకరింపులు, పాత జ్ఞాపకాల పునరావృతం, గురువుల పట్ల కృతజ్ఞతాభావం మధ్య సాగిన ఈ సమ్మేళనం పాల్గొన్న ప్రతి ఒక్కరికీ చిరస్మరణీయ అనుభూతిని మిగిల్చింది. గురు-శిష్య అనుబంధం, స్నేహబంధాల విలువను మరోసారి గుర్తు చేసిన ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# సీఎం సహాయ నిధితో ఆపదలో ఉన్న కుటుంబాలకు అండ

**13 మంది లబ్ధిదారులకు రూ. 6,64,500/- విలువ గల చెక్కులు పంపిణీ చేసిన కాట శ్రీనివాస్ గౌడ్**



**అమీన్పూర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14 :**
పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక ఇబ్బందుల సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్) ఎంతో అండగా నిలుస్తోందని పటాన్‌చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన 13 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 6,64,500/- విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... "ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అనారోగ్యం, ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి గొప్ప భరోసాను కల్పిస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నాం. పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో అందుబాటులో ఉంటాను" అని పేర్కొన్నారు

# తాపీ మేస్త్రిల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం

**భవన నిర్మాణానికి స్థలం కేటాయింపు**

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**




**అమీన్పూర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14 :**
పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని భవన నిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రిల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం అమీన్పూర్ డివిజన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల ట్రేడ్ యూనియన్ మరియు తాపీ మేస్త్రి యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో భవన నిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రీల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. సమస్యల పరిష్కారానికి సామర్థ్యంతో ముందుకు వెళుతూ సమన్వయంతో పని చేసుకోవాలని సూచించారు. అతి త్వరలో తాపీ మేస్త్రీలు, భవన నిర్మాణ కార్మికుల కోసం స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సంఘం అధ్యక్షులు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక
"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం"
అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్
- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413
www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad

## ఖేడ్ లో ఓటర్ల జాబితా సవరణ - బి.ఎల్.ఎ ల అవగాహన శిక్షణా శిబిరం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14, నారాయణఖేడ్ :**
ముఖ్య అతిథులుగా హాజరైన ఎఐసిసి జనరల్ సెక్రటరీ సచిన్ సావంత్, ఎంపీ సురేష్ కుమార్ శేట్కర్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, యస్ ఐ ఆర్ అవగాహన నియోజకవర్గం ఇంచార్జి ఫహీమ్ నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రంలోని జీవన్ ఫంక్షన్ హాల్ నందు టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, బూత్ లెవెల్ ఏజెంట్స్ (బి ఎల్ ఏ ) ల అవగాహన మరియు శిక్షణా శిబిర కార్యక్రమం ఆదివారం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఐసిసి జనరల్ సెక్రటరీ సచిన్ సావంత్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మరియు నారాయణఖేడ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఫహీం, పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రత్యేక అవగాహన కల్పించేందుకు టీపీసీసీ నుండి విచ్చేసిన ముఖ్య శిక్షకులు రాజీవ్ మరియు ఇతర శిక్షక బృందం ఈ శిబిరంలో బూత్ లెవెల్ ఏజెంట్లకు (బిఎల్ఏ) సమగ్రంగా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ:ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బూత్ లెవెల్ ఏజెంట్లు (బి ఎల్ ఏ ) క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేస్తూ.. అర్హులైన యువతీ యువకులకు కొత్త ఓట్ల నమోదు, జాబితాలో తప్పుల సవరణ, మరణించిన వారి మరియు వలస వెళ్ళిన వారి ఓట్ల తొలగింపు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. టీపీసీసీ శిక్షకులు



అందించిన ఈ శిక్షణను ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా అవగాహన చేసుకుని,నియోజకవర్గంలోని ప్రతి బూత్ పరిధిలో పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో బూత్ లెవెల్ ఏజెంట్లు (బి ఎల్ ఏ ) పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి గ్రామస్థులతో సమావేశం...

**విద్యార్థుల సంఖ్య పెంచడానికి, సమావేశం ఏర్పాటు....**

**సర్పంచ్ కర్రే వెంకటేశం అధ్యక్షతన సమావేశం ఏర్పాటు....**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి చందా రమేష్.....**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట మండలం రేణికుంట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి, పాఠశాల బలోపేతానికి గ్రామ సర్పంచ్ కర్రే వెంకటేశం అధ్యక్షతన గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు, గ్రామస్థులు, ప్రజా ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల విద్యాధికారి (ఎంఇఓ) చందా రమేష్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న అనేక సౌకర్యాలను, నాణ్యమైన విద్య అందించడానికి చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను గ్రామస్థులతో చర్చించారు. పాఠశాలల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని గ్రామ పెద్దలను కోరారు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను అడిగి, వారి ద్వారా ప్రభుత్వం పాఠశాల పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో గ్రామస్తులందరూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని పలువురు సూచించారు. ఈ సమావేశంలో విశ్రాంత హెచ్ఎం బూర్గు మహేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు మయూరి, సరిత, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ఉపసర్పంచ్, మాజీ సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## జోగ్యతండా సెంటర్‌లో ప్రమాద ఘంటికలు మోగిస్తున్న అధికారుల నిర్లక్ష్యం

**ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన రహదారి గుంత**

**రెండు నెలలుగా అదే సమస్య...**

**స్పందించని అధికారులు**

**నీటితో నిండిన గుంతతో వాహనదారుల అవస్థలు**

**హైదరాబాద్ పల్స్, జూన్ 14, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం జోగ్యతండా గ్రామ సెంటర్‌లోని ఖమ్మం – మహబూబాబాద్ ప్రధాన రహదారిపై ఏర్పడిన భారీ గుంత స్థానిక ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ కారణంగా నెలల తరబడి నీరు నిల్వ ఉండటంతో రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. గ్రామ సెంటర్‌లోనే ఈ సమస్య ఉండటంతో ప్రతి రోజు వందలాది మంది ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతలో నిలిచిన నీటి కారణంగా దాని లోతు స్పష్టంగా కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికే పలువురు గాయపడగా, కొందరు ఆసుపత్రుల్లో చికిత్స పొందినట్లు గ్రామస్తులు తెలిపారు. రహదారి పరిస్థితి రోజురోజుకూ మరింత దిగజారుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంత మరింత ప్రమాదకరంగా మారుతోంది. సరైన వీధి దీపాల వెలుతురు లేకపోవడం వల్ల వాహనదారులు గుంతను గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై జోగ్యతండా యువత మండిపడుతోంది. ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన అంశాన్ని నిర్లక్ష్యం చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శిస్తోంది. సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తోంది. మరోవైపు పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల రాకపోకలు పెరగనున్నాయి. స్కూల్ బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాల్లో ప్రయాణించే చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## పెన్నార్ కార్మికులకు అండగా బి.ఆర్.టి.యు మెరుగైన వేతన ఒప్పందం

**అరచేతిలో స్వర్గం చూపిస్తున్న యూనియన్లను తిప్పికొట్టండి**

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పెన్నార్ పరిశ్రమ యూనియన్ ఎన్నికల్లో బిఆర్టియు యూనియన్ ని గెలిపించండి**

పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14 :
పెన్నార్ పరిశ్రమలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతి కార్మికుడికి అండగా నిలుస్తూ మెరుగైన వేతన ఒప్పందం అందించడం తోపాటు రాబోయే రోజుల్లో మరిన్ని హక్కులు సాధించేందుకు కృషి చేస్తున్న బిఆర్టియు యూనియన్ ను పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో గెలిపించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మధ్యాహ్నం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన బి ఆర్ టి యు (పెన్నార్ ఇండస్ట్రీస్) సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా పరిశ్రమ గుర్తింపు కార్మిక సంఘంగా బిఆర్టియు యూనియన్ కార్మికుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తూ వారి మన్ననలు పొందడం జరిగిందని తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు పరచడంతో పాటు సీటీసి లేకుండా వేతన ఒప్పందం, పెండింగ్ సమస్యలను పరిష్కరించడం, మెడికల్ ఇన్సూరెన్స్ పరిమితి, ఫెస్టివల్ అడ్వాన్స్, ఎడ్యుకేషన్ లోన్, మహిళా కార్మికుల కోసం ప్రత్యేక సెలవులు, అటెండెన్స్ బోనస్ పెంచడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20న జరగనున్న పెన్నార్ పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో గంట గుర్తుపై ఓటు వేసి బి ఆర్ టి యు యూనియన్ నీ గెలిపిస్తే.. అందరికీ ఆమోదయోగమైన వేతన ఒప్పందం, ప్రశాంత వాతావరణంలో విధుల నిర్వహణ, శాశ్వత ఉద్యోగ నియామకాలను పెంచడం,



న్యాయబద్ధంగా యాజమాన్యం నుండి కార్మికులు రావాల్సిన బెనిఫిట్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులోను కార్మికులకు తగు ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు, యూనియన్ అధ్యక్షులు రాంబాబు యాదవ్, బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి, యూనియన్ గౌరవ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, కార్మిక సంఘం ప్రతినిధులు, భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## బండోనిగూడ గుంటి మల్లన్న స్వామి దేవాలయానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి భారీ విరాళం

**ధ్వజస్తంభం, విగ్రహాల ఏర్పాటుకు రూ.3.50 లక్షల సహాయం**



**హైదరాబాద్ పల్స్, జూన్ 14, షాద్నగర్ :**
నందిగామ మండలం బండోనిగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన గుంటి మల్లన్న స్వామి దేవాలయానికి ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి విశేష సహకారం అందించారు. దేవాలయంలో ధ్వజస్తంభం ఏర్పాటు మరియు విగ్రహాల ప్రతిష్ఠాపన కోసం సుమారు రూ.3.50 లక్షలు వెచ్చించి అవసరమైన సామగ్రిని అందజేశారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సహకారంతో ధ్వజస్తంభం, విగ్రహాలు ఏర్పాటు కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్న గుంటి మల్లన్న స్వామి దేవాలయ ప్రారంభోత్సవం మరియు విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని గ్రామస్తులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బండ మల్లేష్, బండ శ్రీను, బండ రవి, బండ నర్సిమ, బండ కుమార్, జక్కం శ్రీశైలం, జాలగూడెం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.


## ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం: ఎమ్మెల్యే జి.ఎం.ఆర్





**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14 :**
పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ముత్తంగి పరిధిలోని బతుకమ్మ ఘాట్ వద్ద లావణ్య పద్మావతి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ శిబిరాల ద్వారా ప్రజలకు ఆరోగ్య పరీక్షలు, వైద్యుల సలహాలు, అవసరమైన మందులు ఉచితంగా అందడం వల్ల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, భవిష్యత్తులో కూడా మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, మేరాజ్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి, సందీప్, సురేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## 15వ సారి మదర్ డైరీ చైర్మన్ గా గొల్లపల్లి రాంరెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం జాల గ్రామంలో మదర్ డైరీ చైర్మన్ గా ఏకగ్రీవంగా 15వ, సారి గొల్లపల్లి రాంరెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో నూతన డైరెక్టర్ లు కొండం మహేందర్ రెడ్డి, కొన్యాల పరమేశ్వర్ రెడ్డి, ఉల్లి నరసింహులు, కొల్లూరు కనకయ్య, ముక్కెర సాయిలు, కొన్యాల బాలమణి, ఠాకూర్ విక్రమ్ సింగ్, మొగిలి వెంకటయ్య, కొల్లూరి ఆంజనేయులు ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవనీత నరసింహులు, ఉప సర్పంచ్ కొల్లూరు లావణ్య కరుణాకర్, కొన్యాల మల్లారెడ్డి, గుంటి రామచంద్రారెడ్డి, పారుపల్లి సత్తిరెడ్డి, చెవిటి చంద్రమౌళి, సెక్రెటరీ కర్ణాకర్, టెస్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## హర్షితను అభినందించిన డీ.ఆర్.డి.ఎల్ డైరెక్టర్ అంకతి రాజు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రానికి చెందిన కొన్నే విజయ్ కూతురు హర్షిత బాసర ఐఐఐటీలో ప్రవేశం పొందిన సందర్భంగా ఆదివారం డీ.ఆర్.డి.ఎల్ డైరెక్టర్ అంకతి రాజు అభినందించారు. హర్షితను విద్యాభ్యాసంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ గ్రామస్తులు ఆశీర్వదించారు.

## ప్రమాదకరంగా మారిన రోడ్డు మధ్యలో గుంత..వాహనదారుల ఇక్కట్లు



**కళింగ ఎంక్లవ్, జూన్ 14,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
గత కొన్ని రోజుల నుండి ఓల్డ్ బోయినపల్లి నుండి కళింగ ఎంక్లేవ్ వెళ్లే ప్రధాన రహదారి మరియు రాజ రాజేశ్వరి నగర్ వెళ్లే దారిలో గల సెకండ్ వైఫ్ రెస్టారెంట్ కూడలి వద్ద గుంత చిన్నగా అయ్యింది. ఆ గుంత రోజు రోజుకి పెరిగిపోయి రోడ్డుపై వెళ్లే వాహదారులకు ప్రమాదకరంగా మారింది.నిత్యం ఓల్డ్ బోయిన్పల్లి ప్రాంతం నుండి కళింగ ఎంక్లేవ్ మీదుగా ఎం.ఎం.ఆర్ గార్డెన్స్ వరకు ఉద్యోగులు, విద్యార్థులు, వాహనదారులు,వర్తకులు వాహనాలపై వెళ్తూ ఉంటారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి సమస్య తీవ్రతరం కాకుండా,పరిష్కారం అయ్యేలా చూడాలని పలువురు హైదరాబాద్ పల్స్ పత్రిక ద్వారా కోరారు.

## శ్రీసాయి పాల సంఘం చైర్మెన్ గా యిక్కిరి కిష్టయ్య ఏకగ్రీవం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో ఆదివారం శ్రీ సాయి పాల ఉత్పత్తి దారుల సంఘం నూతన పాలకవర్గం ఎన్నుకోవడం జరిగింది. డైరెక్టరులు నిమ్మల సారయ్య, యిక్కిరి శ్రీహరి, మారుజోడు కుమార్, లింగాల మణెమ్మ జలపు మల్లరెడ్డి లు అందరు కలిసి ఏకగ్రీవంగా యిక్కిరి కిష్టయ్యను చైర్మెన్ గా ఎన్నుకున్నారు చైర్మన్ మాట్లాడుతూ, పాడి రైతుల పట్ల పాల ఉత్పత్తి కోసం కృషి చేస్తాను అని అన్నారు. ఎల్లప్పుడూ పాడి రైతులకు అండగా నిలబడి పాల ఉత్పత్తి దారుల సంఘం అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లవేళలా తోడుగా ఉండి ముందుకు తీసుకుపోతాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇక్కిరి నరసింహులు, బండి సబిత, కళ్లేపు నరసింహులు, మారుజోడు చంద్రయ్య, జలపు సురేందర్, యిక్కిరి సంపత్, బండి వంశీ, జూకంటి స్వామి, యిక్కిరి మధు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ పల్స్

# ఇందిరమ్మ ఇంటి కల సాకారం...


### గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న మాలోత్ నెహ్రూ నాయక్



**హైదరాబాద్ పల్స్, జూన్ 14, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
డోర్నకల్ మండలం మలయకుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని ధాన్య తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. బానోతు సామ్య కుటుంబానికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తికావడంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాలోత్ నెహ్రూ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాలోత్ నెహ్రూ నాయక్ మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు. ప్రతి పేద కుటుంబం గౌరవప్రదమైన జీవితం గడపాలంటే సొంత ఇల్లు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి కొనసాగుతుందని తెలిపారు. గ్రామస్తులు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బానోతు సామ్య కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. సంప్రదాయ పద్ధతిలో నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగగా, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో జీవించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శీను, కళ్యాణ్, అశ్వక్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్‌లో గీతాంజలి స్కూల్ ప్రారంభం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి**







**అమీన్‌పూర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14:**
అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని సాయి రామ్ ఎంక్లేవ్ ఫేస్-2లో గీతాంజలి పాఠశాల నూతన శాఖను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరుకాగా, ఆయనతో పాటు అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాజీ చైర్మన్ కలిసి రిబ్బన్ కట్ చేసి పాఠశాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అమీన్‌పూర్ ప్రాంతంలో అత్యాధునిక వసతులతో గీతాంజలి పాఠశాలను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఇప్పటికే ఇస్నాపూర్‌లో విద్యాబోధనలో మంచి పేరు సంపాదించుకున్న ఈ యాజమాన్యం, ఇప్పుడు అమీన్‌పూర్‌లో మరో పాఠశాలను ప్రారంభించడం సంతోషకరమని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన, ఉన్నతమైన విద్యను అందించడంలో ఈ పాఠశాల కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జడ్పీటిసి సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్,మాజీ కౌన్సిలర్ కొల్లూరి గోపాల్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఐలాపుర్ నరసింగరావు, అమీన్పూర్ ఎంఈఓ సుధాకర్, పాఠశాల యాజమాన్యం, స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## వారెవ్వా.. జాక్‌పాట్ కొట్టిన ఇండియా.. అండమాన్‌లో భారీ గ్యాస్ నిక్షేపాలు లభ్యం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14, సెంట్రల్ డెస్క్:** ఇంధన సంక్షోభాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ భారత్‌కు భారీ ఊరట లభించింది. అండమాన్ సముద్రంలో వరుసగా రెండోసారి భారీ సహజ వాయువు నిక్షేపాలు లభ్యమయ్యాయని కేంద్ర పెట్రోలియం శాఖ కీలక ప్రకటన చేసింది. తాజా పరిణామంతో దేశీయంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చమురు వెలికితీత మెగా ప్రాజెక్టులు విజయవంతమైతే, భారత్ కూడా ఇంధన స్వయంసమృద్ధిని సాధించే దిశగా అడుగులు వేయనుంది. వివరాల్లోకి వెళితే.. ప్రభుత్వ రంగ సంస్థ 'ఆయిల్ ఇండియా లిమిటెడ్' అండమాన్ దీవుల తూర్పు తీరానికి దాదాపు 15 కి.మీ దూరంలో సముద్ర గర్భంలో 'విజయపురం-3' అనే అన్వేషణ బావిని తవ్వింది. ప్రాథమిక పరీక్షల్లో ఇక్కడ భారీగా సహజ వాయువు ఉన్నట్లుగా నిర్ధారణ అయింది.

**66 శాతం సక్సెస్ రేటు..**

అయితే, సముద్ర గర్భంలో చమురు, గ్యాస్ అన్వేషణలో సక్సెస్ రేట్ చాలా తక్కువగా ఉంటుంది. కానీ, అండమాన్ బేసిన్‌లో మాత్రం ఇప్పటి వరకు తవ్విన 3 బావుల్లో.. రెండింట్లో గ్యాస్ లభించడం విశేషం. అంటే ఇక్కడ సక్సెస్ రేట్ 66 శాతంగా ఉంది. గతంలో విజయపురం-2 నుంచి సేకరించిన




శాంపిల్స్ ఆధారంగా ఇందులో 85 శాతం పైగా అత్యంత నాణ్యమైన మిథేన్ వాయువు ఉన్నట్లుగా కాకినాడ ల్యాబ్‌లో సైంటిస్టులు తేల్చారు. భౌగోళికంగా మయన్మార్‌లోని ప్రసిద్ధ 'శ్వే' గ్యాస్ ఫీల్డ్, ఇండోనేషియాలోని చమురు క్షేత్రాలు ఏ భూగర్భ పొరల ఆధారంగా ఏర్పడ్డాయో.. అండమాన్ బేసిన్ కూడా అదే పొరలకు అనుసంధానమై ఉండటంతో ఇక్కడ మరిన్ని భారీ నిక్షేపాలు ఉండే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

**కమర్షియల్ ప్రొడక్షన్‌కు పదేళ్ల సమయం..**

గ్యాస్ నిక్షేపాలు లభించినప్పటికీ, అవి మన ఇళ్లకు, పరిశ్రమలకు చేరడానికి కనీసం మరో 10 ఏళ్ల సమయం పడుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఒకే బావితో గ్యాస్ పరిమాణాన్ని అంచనా వేయలేమని.. చుట్టుపక్కల మరికొన్ని బావులు తవ్వి మొత్తం ఎన్ని బిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్ ఉందో లెక్కగట్టాల్సి ఉంటుంది. గ్యాస్ నాణ్యత, లోపల ఉన్న ఒత్తిడి, వెలికితీత ఖర్చులపై శాస్త్రవేత్తలు సమగ్ర నివేదకను తయారు చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా సముద్రం మధ్యలో ఆఫ్‌షోర్ ప్లాట్‌ఫారమ్‌లు, సముద్రం లోపల పైప్‌లైన్లు, తీర ప్రాంతంలో ప్రాసెసింగ్ టెర్మినల్స్ నిర్మించడానికి వేల కోట్ల పెట్టుబడులు అవసరమవుతాయి. అండమాన్ వంటి పర్యావరణ సున్నిత ప్రాంతాల్లో కఠినమైన అనుమతులు సాధించడం కాస్త ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. ఒకవేళ అండమాన్ నుంచి గ్యాస్ ఉత్పత్తి ప్రారంభమైతే.. గల్ఫ్ దేశాల నుంచి దిగుమతులు ఆధారపడటం తప్పుతుందని బిజినెస్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు.

**రూ.37,500 కోట్ల 'కోల్ గ్యాసిఫికేషన్' మిషన్**

అండమాన్ గ్యాస్ మార్కెట్లోకి రావడానికి మరో 10 ఏళ్లు పడుతున్న నేపథ్యంలో.. ఇంత లోపు భారత్ తన ఇంధన కష్టాలను తీర్చుకోవడానికి బొగ్గును ఆయుధంగా మార్చుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం రూ.37,500 కోట్ల భారీ బడ్జెట్‌తో నేషనల్ కోల్ గ్యాసిఫికేషన్ మిషన్‌ను వేగవంతం చేసింది. 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గును గ్యాస్‌గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే.


# తన భార్య ఆత్మహత్యకు కారకులైన వారిపైన చర్యలు తీసుకోవాలి...

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన భర్త నాశమైన చిత్తారి....**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తన భార్య నాశమైన కవిత క్రిమిసంహారక మందు తాగడానికి కారకులైన వారిపైన తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భర్త నాశమైన చిత్తారి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. హైదరాబాదులోని కుషాయిగూడ ప్రాంతంలో కూలి పని చేసుకొని జీవిస్తున్నామని, రాజపేట మండలం, సింగారం గ్రామములోని సర్వేనెంబర్ 227లో ఎ.1.05 గుంII ల భూమి ఉండగా ఇట్టి భూమి విషయంలో గత సంవత్సరం నుండి భూమి పక్కన ఉన్న లకడమైన రాజు తనను, తన భార్యను పలుమార్లు నానా బూతు మాటలు తిట్టుకుంటూ గత నెల క్రితం భూమిలో అక్రమంగా బోరు వేయగా, ఇట్టి భూమి విషయంలో కలెక్టరు కి ఫిర్యాదు చేసినట్లు, పది రోజులు క్రితం సింగారం గ్రామానికి రాగా ఇంటి దగ్గరకు వచ్చి నానా బూతు మాటలు లకడమైన రాజు, అతని భార్య కనకమ్మ తిట్టుకుంటూ కొట్టడానికి వచ్చినారాని, ఇదే విషయంలో తన భార్య గత వారం రోజుల నుండి మనసులో బాధపడుతూ 10వ తేదీ రోజున మధ్యాహ్నం హైదరాబాదులో నివాసం ఉన్న ఇంటి దగ్గర తాను లేని సమయంలో క్రిమిసంహారక మందు తాగినదని, గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లినామని తన భార్య ఆత్మహత్యకు ప్రేరేపించిన లకడమైన రాజు అతని భార్యపై చట్టపరమైన చర్యలు తీసుకోని న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# యుద్ధంలో పాకిస్థాన్ ఓడిపోతే.. చేయాల్సింది ఇదే : మోహన్ భగవత్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14, సెంట్రల్ బ్యూరో :**
భారత్‌– పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేరళలోని తిరువనంతపురంలో నిర్వహించిన ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల ఇంటెరాక్టివ్ సెషన్ లో మోహన్ భగవత్ మాట్లాడుతూ.. పాకిస్థాన్ తో భారత్ చర్చలు జరపాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే గతంలో చేసిన వ్యాఖ్యలను సమర్థించారు. పాకిస్థాన్ లోని ప్రజల గురించి దత్తాత్రేయ హోసబాలే ఆలోచించారని క్లారిటీ ఇచ్చారు. పాకిస్థాన్ విషయంలో కేంద్ర పాలసీకి తాము కట్టుబడి ఉన్నామని తమకు ప్రత్యేకంగా విదేశీ పాలసీ ఏమీ లేదని పేర్కొన్నారు.ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఓ రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు పాకిస్థాన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ వైపు దేశ భద్రతకు ప్రాధాన్యం ఇస్తూనే మరోవైపు సరిహద్దు దేశమైన పాకిస్థాన్ తో చర్చలు జరపాలని అన్నారు. అయితే దత్తాత్రేయ హోసబాలే చేసిన వ్యాఖ్యల్ని తాజాగా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సమర్థించారు.పాకిస్థాన్ లోని చాలా మంది ప్రజలు దేశం విడిపోవద్దని కోరుకున్నారని అన్నారు. అక్కడ ఉన్న పలువురు జర్నలిస్టులు కూడా ఆర్ఎస్ఎస్ చేస్తున్న పనులను ప్రశంసిస్తున్నారని తెలిపారు. ఒకవేళ భవిష్యత్తులో జరిగే యుద్ధంలో భారత్ చేతిలో పాకిస్థాన్ పూర్తిగా ఓడిపోతే.. అక్కడ ఉన్న ప్రజలను భారత్ లో భాగం చేయడమో లేకపోతే అక్కడి ప్రజలు ప్రశాంతంగా జీవించేలా చేయాలన్నారు.ఆర్ఎస్ఎస్ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ అయినప్పటికీ.. అత్యంత అపార్థానికి గురైన సంస్థ కూడా ఇదేనని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. ‘మనం హిట్లర్ లాంటి వాళ్లము కాదు.. అది మన నైజం కాదు. అన్యాయాన్ని, క్రూరత్వాన్ని అణచివేయాలి. అలాగే లోకంలో ఉన్న మంచిని రక్షించాలి’ అని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఇక పాకిస్థాన్ ఉగ్ర మూకలు



గతేడాది ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రదాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఉగ్రదాడిలో 26 మంది అమాయక టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. అయితే పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. మే 7–10 మధ్య జరిగిన ఆపరేషన్ సింధూర్ లో పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 కీలక ఉగ్ర స్థావరాలపై భారత్ సైన్యం దాడులు చేసి వాటిని ధ్వంసం చేసింది. అప్పటినుంచి భారత్‌– పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొని ఉంది.

# ‘భారత్ ఇన్నోవేట్స్ 2026’ సదస్సు.. పెట్టుబడులపై ప్రధాని మోడీ కీలక చర్చలు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14, సెంట్రల్ బ్యూరో:** ఫ్రాన్స్‌లోని నైస్ నగరంలో జరిగిన ‘భారత్ ఇన్నోవేట్స్ 2026’ సదస్సులో పెట్టుబడిదారులు, వెంచర్ క్యాపిటల్ ప్రతినిధులతో జరిగిన చర్చలు జరిగాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హర్షం వ్యక్తం చేశారు. భారత్ పెట్టుబడులకు, సరికొత్త ఆవిష్కరణలకు అత్యంత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారిందని ఆయన ఉద్ఘాటించారు. ఈ మేరకుప్రధాని ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ‘టెక్నాలజీ, తయారీ రంగాలతో పాటు ఎమర్జింగ్ సెక్టార్లలో భారత్ కల్పిస్తున్న అపారమైన అవకాశాలపై ఇన్వెస్టర్లతో చర్చించాను. అపారమైన ప్రతిభ, భారీ మార్కెట్ స్థాయి, సుస్థిరత, సంస్కరణల పునాదిగా భారత వృద్ధి పయనిస్తోంది’ అని స్పష్టం చేశారు.

భారత్ అవకాశాల ప్రదర్శన

ఆదివారం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో కలిసి ప్రధాని మోడీ పలైస్ డెస్ ఎక్స్‌పోజిషన్స్‌లో ఈ సదస్సును సంయుక్తంగా ప్రారంభించారు. భారత్, ఫ్రాన్స్‌తో పాటు పలు దేశాలకు చెందిన స్టార్టప్‌లు, పారిశ్రామిక దిగ్గజాలు, పరిశోధనా సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొని, అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలలో భాగస్వామ్యాలపై చర్చించాయి. భారత్‌లో వేగంగా విస్తరిస్తున్న ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను, పెట్టుబడి అవకాశాలను ప్రధాని ఇన్వెస్టర్లకు ప్రముఖంగా వివరించారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది.

# డోర్నకల్ ప్రజలకు నాణ్యమైన ఆహార కేంద్రం

**ఘనంగా ప్రారంభమైన ‘ఐక్య నూతన ఫ్యామిలీ రెస్టారెంట్’**

**హైదరాబాద్ పల్స్ జూన్ 14, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
డోర్నకల్ మండల ప్రజలకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించాలనే సంకల్పంతో డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ‘ఐక్య ఫ్యామిలీ రెస్టారెంట్’ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. పాత గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఈ రెస్టారెంట్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ కొండేటి రాజకుమారి, వైస్ చైర్‌పర్సన్ మాదా లావణ్య శ్రీనివాస్ ప్రారంభించారు. ప్రారంభోత్సవ సందర్భంగా చైర్‌పర్సన్ కొండేటి రాజకుమారి మాట్లాడుతూ, మారుతున్న జీవనశైలికి అనుగుణంగా ప్రజలకు నాణ్యమైన సేవలను అందించే సంస్థలు అవసరమని అన్నారు. స్థానికంగా కొత్త వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం ద్వారా యువతలో స్వయం ఉపాధిపై ఆసక్తి పెరుగుతుందని, అదే సమయంలో పలువురికి ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని పేర్కొన్నారు.



రెస్టారెంట్ నిర్వాహకుడు ఐక్యరాజ్ మాట్లాడుతూ, డోర్నకల్ పట్టణ ప్రజల అభిరుచులను దృష్టిలో పెట్టుకుని ఈ రెస్టారెంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వినియోగదారులకు రుచికరమైన భోజనంతో పాటు పరిశుభ్రత, నాణ్యత, మర్యాదపూర్వక సేవలను అందించడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి ఆహ్లాదకరమైన వాతావరణంలో భోజనం చేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. వెజ్, నాన్‌వెజ్ వంటకాలతో పాటు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, ప్రత్యేక విందు భోజనాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వివాహాలు, శుభకార్యాలు, పుట్టినరోజు వేడుకలు, సామాజిక కార్యక్రమాలకు క్యాటరింగ్ సేవలు కూడా అందించనున్నట్లు వెల్లడించారు. నేటి సాంకేతిక యుగంలో ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఏ–టు–జెడ్ ఆన్‌లైన్ డోర్ డెలివరీ సేవలను కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ఇంటి వద్దకే ఆహార పదార్థాలు చేరే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. పట్టణంతో పాటు సమీప గ్రామాల ప్రజలు కూడా ఈ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, యువకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

# వడ్రె ఐలుమల్లు కుటుంబానికి ఉపాధి కూలీల ఆర్థిక సహాయం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** గుండాల మండలం, గ్రామం వెల్మజాల నివాసి వడ్రె ఐలుమల్లు జూన్ 4 తారీఖున ఉదయం ఉపాధి హామీ పనికి వచ్చి పని చేసినాడు, అన్నం తినే సమయంలో ఎండల తీవ్రత వలన చాతి నొప్పి వస్తుందని చెప్పగా తనను వారి ఇంటికి పంపించుట జరిగింది. ఇంటికి వెళ్లిన తర్వాత మృతి చెందాడని తెలిసి. మా తోటి కూలి అతను, మా మధ్యన లేకుండా వెళ్లినందున వారి కుటుంబనికి మా ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తూ, వారి కుటుంబానికి మా కూలీలం అందరం మా వంతు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని, కూలీల అందరము కలిసి సహాయం చేయటానికి నిర్ణయించుకున్నాం. అందువలన ఆదివారం రోజు వడ్రె ఐలుమల్లు కుటుంబానికి, మా వంతు సహకారంగా రూ,10,180 రూపాయలు కూలీలం అందరు కలిసి వారికి అందజేయడం జరిగింది. దుఃఖంలో ఉన్నా ఆ కుటుంబానికి ఎంతో కొంత ఓదార్పును కలిగిస్తుందని సాటి మనిషి పట్ల సానుభూతిని ప్రకటిస్తూ మా వంతు సహకారం ఇవ్వటం జరిగిందనీ తెలిపారు సహకరించిన ప్రతి కూలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూలి సంఘం నాయకుడు కొమ్మగళ్ళ చంద్రయ్య, వికలాంగుల హెల్పింగ్ సొసైటీ ఫౌండర్ సింగారం రమేష్, శ్రమ మిత్ర సహాయకుడు పురుషోత్తం, మేట్స్ కొడారీ మాధవి, గురుకు శ్వేత, బొడ్డుపల్లి రేణుక, పంజాల రజిని, సుజాత తదితరులు ఉన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో విశేష పూజలు.....

**అధికమాసం, శని త్రయోదశి, మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు......**

**చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ చే వైదిక కార్యక్రమాలు.......**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** పరమ పవిత్రమైన అధికమాసంలో శనివారం, మాస శివరాత్రి, శని త్రయోదశి విశేషమైన రోజు పురస్కరించుకొని రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక





పూజా కార్యక్రమాలు శనివారం రాత్రి విశేషంగా జరిగాయి. ఆలయ అర్చక స్వాములు చెలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ వైదిక పూజా కార్యక్రమాలు ప్రత్యేకంగా నిర్వహించారు. ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో, శాశ్వత దాత శ్రీ పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతుల, చిట్టి సభ్యుల దాతృత్వంతో కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామీణ వైద్యులు డాక్టర్ చింతల రవి సుప్రియ దంపతులు కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ముక్కంటి పరమశివుడికి పంచామృత ఫలరస అభిషేకాలు, సప్త వర్ణ అభిషేకాలు, జలాభిషేకం, లఘున్యాస పూర్వక రుద్రాభిషేకం, శ్రీ స్వామివారికి విశేష అలంకరణ, మంగళ హారతి నీరాజనం, సాంప్రదాయంగా భజన, పారాయణం, భక్తజనులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. అనంతరం మహిళలు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ కు అధిక వాయనం అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, జై శ్రీమన్నారాయణ భక్త బృందం అధిక సంఖ్యలో పాల్గొన్నారు. డాక్టర్ చింతల రవి సుప్రియ దంపతులకు ఆలయం మర్యాదలతో సత్కారం జరిగింది.

# యాదగిరిగుట్ట మండల కుమ్మరుల సర్వసభ్య సమావేశం....



**కుమ్మరుల నూతన బాడీని ఏకగ్రీవంగా ఎన్నిక....**

**కుమ్మర్లు రాజకీయంగా ఎదగాలంటే మనందరం సంఘటితం కావాలి....**

**కుమ్మరుల ఐక్యతతో ముందుకు రావాలి.....**

**ఐక్యతతోనే రాజకీయ శక్తి వస్తుంది.....**

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నడికుడి జయంతి రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్, కోశాధికారి ఆమంచి రాజలింగం, ల




నాయకత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్, కోశాధికారి తాడూరి ఆంజనేయులు, అసోసియేట్ అధ్యక్షులు తాడూరు వెంకటేశ్, ల ఆదేశాలతో యాదగిరిగుట్ట మండలం సర్వసభ్య సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... మండల బాధ్యతలు తీసుకున్న వారు బాధ్యతతో ఉండాలని, కులానికి సమయం ఇవ్వాలని అన్నారు. కుమ్మరులలో ఐక్యత ముఖ్యమని, అది ఉంటేనే మనకు రాజకీయ చైతన్యం వస్తుందని, తద్వారా మన హక్కులను సాధించుకునే దిశగా ప్రయత్నం చేయవచ్చునని అన్నారు. కుమ్మర్లు రాజకీయంగా ఎదగాలంటే మనందరం సంఘటితం కావాలని అన్నారు. ఈ సర్వసభ సమావేశంలో ముందుగా యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షునిగా ములుగు నర్సింహను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తదనంతరం యాదగిరిగుట్ట మండల అధ్యక్షునిగా కొరటూరి మచ్చేందర్, ప్రధాన కార్యదర్శిగా కుందనపల్లి సిద్ధులు, కోశాధికారి దేవరుప్పల బిక్షపతి, గౌరవాధ్యక్షులు పారెల్లి సిద్ధులు, ఉపాధ్యక్షులు జాగిళ్ళపురం లక్ష్మయ్య దొమ్మాటి వేణుగోపాల్, బేతాళ వెంకటయ్య, ఉద్యోగ విభాగం అధ్యక్షులు కుందనపల్లి సిద్ధిరాములు ప్రధాన కార్యదర్శి కటకం రమేష్,



వృత్తిదారుల విభాగం అధ్యక్షులు కందుకూరి యాదయ్య ప్రధాన కార్యదర్శి కాటుకూరి నరసయ్య, యువత విభాగం అధ్యక్షులు గంగాదారి సాగర్ లను 23 గ్రామాల అధ్యక్ష కార్యదర్శుల సమక్షంలో యాదగిరిగుట్ట మండల కుమ్మర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న రాష్ట్ర జిల్లా నాయకులు తెలంగాణ రాష్ట్ర వృత్తిదారుల విభాగం ప్రధాన కార్యదర్శి గంగాధరి జంగయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్, కోశాధికారి తాడూరి ఆంజనేయులు, అసోసియేట్ అధ్యక్షులు తాడూరి వెంకటేష్, సలహాదారులు గంగాధర శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మాట మహేష్, జిల్లా కార్యదర్శి గుమ్మడిల్లి రమేష్, ఉద్యోగ విభాగశీ అధ్యక్షులు తాడూరి సత్యం, యువత విభాగం అధ్యక్షులు జివిలీకపల్లి వెంకటేష్, జిల్లా ప్రచార కార్యదర్శి గుమ్మిడెల్లి భాస్కర్ల తోపాటు యాదగిరిగుట్ట మండల 23 గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు కుమ్మర సంఘం సీనియర్ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోడ్డుపై వర్షపు నీరు నిల్వ స్పందించిన మాజీ కార్పొరేటర్

## కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు, వాహనదారులు



**ఓల్డ్ బోయిన్పల్లి, జూన్ 14,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని ఓల్డ్ బోయిన్పల్లి 264 డివిజన్లోని మనస సరోవర్ స్మశాన వాటిక వద్ద గల రోడ్డుపై కొన్ని రోజుల నుండి కురిసిన వర్షాల వల్ల సుమారు 3 అడుగుల మేర వర్షపు నీరు నిల్వ ఉండటంతో మానస సరోవర్ కీ వెళ్లే రోడ్డులో స్థానిక ప్రజలు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ దృష్టికి తీసుకొని రావడం వెంటనే స్పందించిన చొరవతో మాజీ కార్పొరేటర్ జేసీబీ ను ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు చేపట్టి, నిల్వ ఉన్న వర్షపు నీరు వెళ్లేలా మార్గం కల్పించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా స్థానికులు ముద్దం నర్సింహ యాదవ్ కీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పుష్కర బ్రహ్మోత్సవాలు

## ప్రభుత్వ విప్ బీర్ల కు శ్రీ స్వామివారి తిరు కల్యాణ మహోత్స ఆహ్వాన పత్రికను అందజేసిన ఉత్సవ కమిటీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జూన్ 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించబోయే శ్రీ స్వామి వారి పుష్కర బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆదివారం రోజున ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు యాదగిరిగుట్ట వారి స్వగృహం వద్ద వారిని కలిసి, శ్రీ స్వామివారి పుష్కర బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసిన ఉత్సవ కమిటీ చైర్మన్ రాచకొండ స్వామి, కమిటీ సభ్యులు, శ్రీ స్వామి వారి పుష్కర బ్రహ్మోత్సవాల్లో భాగంగా జూన్ 24వ తేదీ గురువారం రోజున అత్యంత వైభవంగా నిర్వహించబోయే శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవానికి సతీ సమేతంగా కుటుంబ సభ్యులతో రావాల్సిందిగా శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు, ఈ కార్యక్రమంలో రఘునాథపురం మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు, బొద్దుల వెంకటేశం, సామల భాస్కర్, చెన్న నర్సింగరావు, చింతపండు శ్రీధర్ రావు, కటకం సంతోష్, తదితరులు పాల్గొన్నారు

# ఎంఏ ఎజాస్ ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఇటీవల అనారోగ్యానికి గురైన ఆలేరు మున్సిపల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్ ని పరామర్శించిన 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలుగల నరేందర్ మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దారపు శంకర్, తాడెం యాదగిరి, దొనకొండ లాస్య కృష్ణా తదితరులు ఉన్నారు.

# పెట్రోల్ కష్టాలకు చెక్.. ఇక మార్కెట్‌లోకి 100 శాతం ఇథనాల్.. తక్కువ ధరకే లభ్యం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14, సెంట్రల్ డెస్క్ :**

కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వాహనదారులకు ఒక తీపికబురు అందించారు. రోజురోజుకూ పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ రేట్లతో సతమతమవుతున్న ప్రజలకు ఊరటనిస్తూ.. 100 శాతం ఇథనాల్ ఇంధనంతో నడిచే వాహనాల వినియోగానికి చట్టబద్ధత కల్పించారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ సరికొత్త ఇంధన ప్రత్యామ్నాయ విధానాన్ని అధికారికంగా ప్రకటించారు.

**ఇథనాల్ వినియోగానికి గ్రీన్ సిగ్నల్**

గత కొంతకాలంగా ఇథనాల్ బ్లెండింగ్ గురించి బలంగా వాదిస్తున్న గడ్కరీ.. ఎట్టకేలకు దీనికి చట్టపరమైన గుర్తింపును తీసుకొచ్చారు. "నిన్న రాత్రి సరిగ్గా 8 గంటలకు 100% ఇథనాల్ వినియోగానికి చట్టబద్ధత కల్పించే ఫైల్‌పై నేను సంతకం చేశాను. ఒకప్పుడు నేను ఈ కల గురించి మాట్లాడినప్పుడు చాలామంది నవ్వారు, కొందరు విమర్శించారు కూడా. కానీ ఈరోజు అది నిజమైంది. ఇది పెట్రోల్‌కు సరైన ప్రత్యామ్నాయంగా మారనుంది," అని ఆయన సగర్వంగా ప్రకటించారు. ఈ నిర్ణయం వల్ల దేశంపై ఉన్న సుమారు రూ. 22 లక్షల కోట్ల చమురు దిగుమతుల భారం గణనీయంగా తగ్గనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



**మార్కెట్లోకి ఫ్లెక్స్-ఫ్యూయల్ వాహనాలు**

ఇథనాల్ వాడకం కేవలం మాటలకే పరిమితం కాలేదు.. ఆటోమొబైల్ రంగాన్ని ఇప్పటికే ఈ దిశగా పరుగులు పెట్టిస్తోంది. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీతో కలిసి, మారుతి సుజుకికి చెందిన అత్యుత్తమ మోడల్ 'వాగన్‌ఆర్' 100% ఇథనాల్ వెర్షన్‌ను గడ్కరీ ఇటీవలే లాంచ్ చేశారు.

**పెట్రోల్ కంటే తక్కువ ధరకే**

ఈ 85 (85% ఇథనాల్, 15% పెట్రోల్) వంటి ఇంధనాలు ప్రస్తుత పెట్రోల్ ధర కంటే చాలా తక్కువ ధరకు అందుబాటులోకి రానున్నాయని మంత్రి హర్దీప్ సింగ్ పూరీ స్పష్టం చేశారు. అలాగే, 20% కంటే ఎక్కువ ఇథనాల్ కలిపిన ఇంధనాలపై ప్రస్తుతం ఉన్న 18% జీఎస్టీ ని తగ్గించాలని గడ్కరీ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. త్వరలో జరిగే జీఎస్టీ కౌన్సిల్ మీటింగ్‌లో దీనిపై సానుకూల నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.

**అపోహలు వద్దు.. ఇథనాల్ పవర్ ఫుల్**

ఇథనాల్ వాడితే వాహనాల ఇంజిన్ పాడవుతుందనేది కేవలం ఒక అపోహ మాత్రమేనని గడ్కరీ కొట్టిపారేశారు. ఈ సందర్భంగా ఒక ఆసక్తికరమైన సంఘటనను పంచుకున్నారు. "ఒక వ్యక్తి నాకు ఫోన్ చేసి, తన జీపులో ఇథనాల్ పోయడం వల్ల ఇంజిన్ పాడైందని మెకానిక్ చెప్పాడన్నాడు. నీది పెట్రోల్ జీపా, డీజిల్ జీపా అని అడిగితే.. డీజిల్ అన్నాడు. అసలు డీజిల్‌లో మనం ఇథనాల్ కలపనే కలపం కదా, మరి ఇంజిన్ ఎలా పాడవుతుంది? అని అడిగాను. ఇలా ఇథనాల్‌పై ఎన్నో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయి," అని గడ్కరీ వివరించారు. సంప్రదాయ ఇంధనాలతో సమానంగా ఇథనాల్ కూడా అద్భుతమైన పనితీరును కనబరుస్తుందని ఆయన స్పష్టం చేశారు.

**త్వరలో హైడ్రోజన్ బస్సులు:**

భవిష్యత్తు ఇంధనంగా భావిస్తున్న గ్రీన్ హైడ్రోజన్ వినియోగంపై కూడా గడ్కరీ కీలక ప్రకటన చేశారు. నీటి నుంచి ఎలక్ట్రోలైజర్ ద్వారా సంగ్రహించిన గ్రీన్ హైడ్రోజన్‌తో నడిచే రెండు బస్సులు, ఒక హైడ్రోజన్ పంప్‌తో కూడిన పైలట్ ప్రాజెక్ట్ ను త్వరలోనే నాగ్‌పూర్‌లో ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. సామాన్య ప్రజలు కూడా త్వరలో ఈ బస్సుల్లో ప్రయాణించవచ్చని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

# ఆజాద్ కాశ్మీర్ పాక్‌లో భాగం కాదు.. ఎమ్.క్యూ.ఎమ్ వ్యవస్థాపకుడు అల్తాఫ్ హుస్సేన్ హెచ్చరిక

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14 :**

పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో పాకిస్తాన్ భద్రతా బలగాలు సాగిస్తున్న అణచివేత చర్యలపై ముత్తాహిదా క్వామీ మూవ్‌మెంట్ వ్యవస్థాపకుడు, లండన్ దేశ బహిష్కరణలో ఉన్న నేత అల్తాఫ్ హుస్సేన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పీఓకె లోని స్థానిక ప్రజలపై పాక్ సైన్యం జరుపుతున్న దాడులను, బలప్రయోగాన్ని తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అక్కడ సైనిక చర్య ఇలాగే కొనసాగితే పాకిస్తాన్ ఉనికికే ముప్పు వాటిల్లుతుందని ఆయన హెచ్చరించారు.

**కాశ్మీరీలపై 'యజీది' తరహా అణచివేత..**

సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తన పార్టీ శ్రేణులను, ప్రజలను ఉద్దేశించి అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడారు. పీఓకె లోని రావాలాకోట్, ఇతర ప్రాంతాల నుంచి అక్కడి స్థానికులు తనకు ఫోన్ చేసి, పాక్ మిలిటరీ చేస్తున్న దాడుల గురించి వివరించారని పేర్కొన్నారు. కాశ్మీరీలపై పాక్ రేంజర్లు, ఫ్రాంటియర్ కార్ప్స్ బలగాలు జరుపుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ వారికి తన పూర్తి మద్దతును ప్రకటించారు. ఇంటర్నెట్ సేవలను నిలిపివేసి, కర్ఫ్యూలు విధించి, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై పాక్ బలగాలు జరుపుతున్న దాడులను ఆయన యజీది తరహా అణచివేతగా అభివర్ణించారు.

**ఆజాద్ కాశ్మీర్ పాక్‌లో భాగం కాదు**

వాస్తవానికి రాజ్యాంగబద్ధంగా.. చట్టబద్ధంగా చూసుకున్నా ఆజాద్ జమ్మూ కాశ్మీర్ పాకిస్తాన్‌లో భాగం కాదని అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. ప్రత్యేక రాజ్యాంగ హోదా ఉన్నప్పటికీ ఇస్లామాబాద్ దానిని బలవంతంగా తన నియంత్రణలో పెట్టుకుందని, సంచలన వ్యాఖ్యలు చేశారు. గత 80 ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు తీవ్ర అన్యాయాన్ని ఎదుర్కొంటున్నారని, కాశ్మీర్ భవిష్యత్తును కాశ్మీరీలే నిర్ణయించుకోవాలని ఆయన స్పష్టం చేశారు. గతంలో జరిగిన అన్యాయాలు, అణచివేతల వల్లే పాకిస్తాన్ ముక్కలైందని, మిగిలి ఉన్న పాకిస్తాన్‌తో మళ్లీ పాత తప్పులను పునరావృతం చేయవద్దని అల్తాఫ్ హుస్సేన్ హెచ్చరించారు.



# పద్మశాలీ విద్యార్థులకు, జర్నలిస్టులకు ప్రతిభా పురస్కారాలు అందజేత......

**పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి...**
**విద్యార్థులు ఉన్నత స్థితికి అధిరోహించాలి....**
**చేనేతకు నిధుల కోసం కృషి చేస్తాం....**
**ప్రతిభా పురస్కారాలను అందజేసిన తెలంగాణ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్**
**హ్యాండ్లూమ్ టెక్స్టైల్ చైర్మన్ దూడం వెంకటరమణ**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14, తెలంగాణ బ్యూరో :** పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని తెలంగాణ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్, తెలంగాణ హ్యాండ్లూమ్ మరియు టెక్స్ టైల్ చైర్మన్ దూడం వెంకటరమణ లు అన్నారు. కరీంనగర్ లోని పద్మశాలి కళ్యాణమండపంలో కరీంనగర్ జిల్లా పోపా ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, ఉద్యోగులకు పద్మ రత్న పురస్కారాలు ఆదివారం ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహోత్సవ కార్యక్రమానికి పోప అధ్యక్షుడు పోలు సత్యనారాయణ అధ్యక్షత వహించగా, వారు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యార్థులను ఉన్నత స్థితికి ఎదగాలని కృషి చేస్తున్నారని, వారి ఆశయాల కోసం విద్యార్థులు కష్టపడి విద్యలో రాణించాలని అన్నారు. ప్రతిభా పురస్కారాలు పొందిన విద్యార్థులు తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నతంగా ఎదగాలన్నారు. సోషల్ మీడియా, సినిమాలకు దూరంగా ఉండాలని సెల్ఫోన్ వాడకాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా పోపా ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను అందజేయడం అభినందనీయ మన్నారు. విద్యార్థులలో స్ఫూర్తిని నింపేందుకు ఈ పురస్కారాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లాలో పోపా ఆధ్వర్యంలో మొదటగా విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా పోపా ఆదర్శంగా నిలిచిందన్నారు. చట్టసభల్లో పద్మశాలీలు రాజకీయంగా ఎదగలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల కష్టానికి ప్రతిభకు గుర్తింపుగా ప్రతిభ పురస్కారాలను పోపా ఆధ్వర్యంలో చేపడుతున్నారని, అలాగే ఉద్యోగులకు సేవలకు గుర్తింపుగా పద్మ రత్న పురస్కారాలు అందజేయడం సంతోషకరమన్నారు. పద్మశాలీల కార్పొరేషన్ ద్వారా టెక్స్ టైల్ ద్వారా ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చేందుకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు. రాజకీయంగా, సామాజికంగా పద్మశాలీలు వెనుకబడినారని, పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందన్నారు. పోపా జిల్లా అధ్యక్షుడు పోలు సత్యనారాయణ పాలకవర్గ సభ్యులు జిల్లాలో ప్రతిభ పురస్కారాలు నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ప్రతిభా పురస్కారాలు పొందిన విద్యార్థులకు, ఉద్యోగులకు, రిటైర్డ్ ఆర్డీవో కుందారపు మహేశ్వర్ దంపతులను మెమొంటో శాలువాతో ఘనంగా వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోపా జిల్లా అధ్యక్షుడు పోలు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎలిగేటి మల్లికార్జున్, ట్రాన్స్కో ఎస్సీ రవీందర్, జిల్లా సంక్షేమ అధికారిని మార్త సరస్వతి, రిటైర్డ్ ఆర్డీవో కుందారపు మహేశ్వర్, పోలీసుల సంక్షేమ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మామిడాల సురేందర్, తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ వాసాల రమేష్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం, ప్రధాన కార్యదర్శి వోల్లాల కృష్ణ హరి, పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ అధ్యక్షుడు స్వర్గం మల్లేశం, పట్టణ అధ్యక్షుడు గడ్డం శ్రీరాములు, యువజన సంఘం అధ్యక్షుడు గుడిమల్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి మహేషుని మల్లేశం, కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ,



శాతవాహన యూనివర్సిటీ ఓఎస్డి డాక్టర్ హరికాంత్, తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర మీడియా ప్రధాన కార్యదర్శి మార్త ప్రకాష్, పోపా జిల్లా నాయకులు మంచికట్ల రమేష్, ఆడేపు శ్రీనివాస్, పిస్క లక్ష్మీనారాయణ, ఎలిగేటి శ్రీనివాస్, వేముల లక్ష్మీనారాయణ, మాంచాల మోహన్, గోలి వినోద్ కుమార్, వంగ రవీందర్, వంగర ఆంజనేయులు, దేవులపల్లి రేణుక, వివిధ శాఖల ఉద్యోగులు, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

**జర్నలిస్టులకు "పద్మ రత్న" పురస్కారాలు**

మీడియా రంగంలో రాణిస్తూ పద్మశాలి కులస్తులకు సమాజానికి విశేషంగా కృషి చేస్తున్న ఇద్దరి జర్నలిస్టులను కరీంనగర్ జిల్లా పద్మశాలి అఫీషియల్ ప్రొఫెషనల్, ప్రొఫెషనల్ అసోసియేషన్ (పోపా) ఆధ్వర్యంలో తెలంగాణ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్, తెలంగాణ హ్యాండ్లూమ్ మరియు టెక్స్ టైల్ చైర్మన్ దూడం వెంకటరమణ, పోపా అధ్యక్షుడు పోలు సత్యనారాయణ చేతుల మీదుగా సీనియర్ జర్నలిస్ట్ కొండ లక్ష్మణ్, మార్త ప్రకాష్ లకు పద్మ రత్న పురస్కారాలను పద్మశాలి కళ్యాణమండపం లో ఆదివారం అందజేశారు. వీరిని శాలువాతో ఘనంగా సత్కరించి మెమొంటో ప్రదానం చేశారు. వీరి సేవలు అవసరమని వారు కొనియాడారు.

# అమెరికాతో శాంతి వద్దు.. లొంగిపోవద్దు! ఇరాన్ వీధుల్లో రగిలిన భారీ నిరసన జ్వాల..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14 :**
అమెరికాతో తమ దేశం ఇవాళ కుదుర్చుకుంటున్న శాంతి ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ ఇరాన్‌లో నిరసనలు వెల్లువెత్తాయి. నిరసనకారులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేపట్టారు. ఈ ఒప్పందం ద్వారా అమెరికాకు అడ్డగోలుగా లొంగిపోయారని ఆరోపిస్తూ ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాఘేర్ గాలిబాఫ్‌లపై నిరసనకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్‌లోని పలు నగరాల్లో ఈ ఆందోళనలు ఉధృతంగా సాగుతున్నాయి.మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో పాటు పాకిస్తాన్ అధికారులు వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు కుదిరిన ఒప్పందంపై ఇవాళ సంతకాలు జరిగే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చారు. అయితే, ఒప్పంద తుది గడువు విషయంలో ఇరాన్ ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తూ కొంత ఆందోళన వ్యక్తం చేస్తోంది. స్వదేశంలో వ్యతిరేకత



నేపథ్యంలో ఇరాన్ ఇలా దీనిపై ఆలోచించి ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ స్పందిస్తూ, ఇరుపక్షాలు శాంతి ఒప్పంద ముసాయిదాకు అంగీకరించాయని, దీనికోసం ఇస్లామాబాద్‌లో ఎలక్ట్రానిక్ సంతకాల కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. అయితే ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఘేయ్ మాత్రం, "ఈ ఒప్పందం రేపే జరగకపోవచ్చు, కానీ రాబోయే రోజుల్లో కుదిరే అవకాశం ఉంది" అని స్పష్టం చేస్తూ తక్షణ సంతకాల వార్తలను కొట్టిపారేశారు.టెహ్రాన్‌తో పాటు మషద్ నగరంలో నిరసనకారులు పెద్ద సంఖ్యలో గుమికూడి.. అవమానకరమైన రాజీకి పాల్పడిన విదేశాంగమంత్రి అరాగ్చీ నశించాలని, సిగ్గుపడాలని, లొంగిపోవడం ఆపాలని నినాదాలు చేస్తున్నారు. ఈ ఒప్పందం వల్ల ఇరాన్ వ్యూహాత్మక ప్రయోజనాలతో పాటు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిపై పట్టు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళనకారులు ఆరోపిస్తున్నారు. ఈ శాంతి ఒప్పందంలో భాగంగా హార్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం, ఇరాన్‌పై అమెరికా విధించిన నౌకాదళ దిగ్బంధనాన్ని తొలగించడం వంటి ప్రతిపాదనలు ఉన్నాయి. దీనికి బదులుగా ఇరాన్‌కు చెందిన బిలియన్ల డాలర్ల స్తంభింపజేసిన నిధులను విడుదల చేయడం, చమురు ఎగుమతులపై ఆంక్షలను సడలించడం వంటి అంశాలు కూడా చర్చల్లో ఉన్నాయి. ఈ ఒప్పందం కుదిరిన తరువాత 60 రోజుల పాటు ఇరాన్ అణు కార్యక్రమంపై ప్రత్యేక చర్చలు ప్రారంభమవుతాయి.

# రేవంత్ రిజైన్ చేస్తేనే హైదరాబాద్ అభివృద్ధి : బీజేపీ చీఫ్ రాంచందర్‌రావు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14, తెలంగాణ బ్యూరో:**
మున్సిపల్ మంత్రిని దగ్గర పెట్టుకున్న సీఎం రేవంత్ రాజీనామా చేస్తేనే హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందుతుందని బీజేపీ చీఫ్ రాంచందర్‌రావు వ్యాఖ్యానించారు. ప్రతిసారి మా ఎంపీలపై నోరు పారేసుకుంటూ రాజీనామా చేయాలని రేవంత్ అనడంపై ఆయన మండిపడ్డారు. హైదరాబాద్ ప్రజలు మిమ్మల్ని గద్దె దింపుతారని, ఇదే మీ ఫ్యూచర్ అని ఎద్దేవా చేశారు. ఉన్న సిటీని వదిలేసి ఫ్యూచర్ సిటీపై పడ్డారన్నారు. ఆదివారం నిర్వహించిన అంబర్‌పేట కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. మూడు కార్పొరేషన్లలో బీజేపీ గెలుస్తుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలతో విసిగిపోయిన నగర ప్రజలు నిజమైన మార్పు, సుపరిపాలన కోసం బీజేపీనే ఏకైక ఆశగా చూస్తున్నారన్నారు.

**మదర్ ఆఫ్ ఆల్ లైస్‌గా తెలంగాణ..**
మూడు కార్పొరేషన్ల పరిధిలో కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలి. కాంగ్రెస్ నాయకులు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. రెండున్నరేళ్లలోనే వ్యతిరేకత వచ్చింది. రాష్ట్రంలో ఏ వర్గం సంతోషంగా లేదు. ప్రజలకు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. మదర్ ఆఫ్ ఆల్ లైస్‌గా తెలంగాణ మారింది. దేశంలోనూ అదే మాదిరిగా అబద్దాలు ఆడుతున్నారు అని రాంచందర్‌రావు ఫైరయ్యారు.

**సెక్రెటేరియట్ గేట్ దగ్గర కూర్చొని చర్చిద్దాం..**
ప్రభుత్వం ధాన్యం కొనలేని పరిస్థితిలో ఉంది. కొన్నది కూడా ఎమ్మెస్పీ ధర లేకుండా మోసపూరితంగా కొన్నారు. పైగా అతి ఎక్కువ ధాన్యం తెలంగాణ



ప్రభుత్వం కొన్నదని పేపర్లలో అబద్దపు ప్రచారం చేశారు. సగం కన్నా ఎక్కువ ధాన్యాన్ని కేంద్రం కొన్నది. మరి నువ్ ముఖ్యమంత్రిగా ఎందుకు ఉన్నవ్ రేవంత్? ఇదెక్కడి న్యాయం అని అడుగుతున్నా. తెలంగాణకు ఏం తేలేదని మా ఎంపీల మీద ఏడుస్తున్నరు. తెలంగాణకు కేంద్రం ఏమిచ్చిందో సెక్రెటేరియట్ గేట్ దగ్గర కూర్చొని చర్చిద్దాం. నేను సిద్ధంగా ఉన్నాను. మీరు శ్వేత పత్రం విడుదల చేయండి. మేం సమాధానం ఇస్తాం. హైదరాబాద్ ప్రజల చెవుల్లో పూలు పెట్టకండి అని ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

**అల్వాల్‌లో తండ్రి బిడ్డలు చనిపోయారు..**
మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మీ దగ్గరే ఉంది. మొన్నటి వర్షానికి అల్వాల్ తండ్రి బిడ్డలను చనిపోయారు. ఇది మీ బాధ్యత కాదా? మీరు రాజీనామా చేస్తారా? హైదరాబాద్‌లో వానలు రావడానికి ముందే అప్రమత్తంగా ఉండాలని తెలియదా? మీరు రిజైన్ చేస్తే కనీసం సిటీ బాగుపడుతుంది. హైదరాబాద్ ప్రజలు మిమ్మల్ని గద్దె దింపుతారు. ఇదే మీ ఫ్యూచర్. అసలు మీకు ఫ్యూచర్ లేదు అని ఎద్దేవా చేశారు.

**బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రేమ బంధాన్ని ప్రజలు చూస్తున్నరు:**
బీఆర్ఎస్, కాంగ్రెస్ దోస్తానీ బయటపడ్డది. ఒకరికొకరు కాపాడుకుంటున్నారు. ఈ రెండు పార్టీలకు ఎంఐఎం మధ్యవర్తిత్వం వహిస్తున్నది. మీ ప్రేమ బంధాన్ని ప్రజలు చూస్తున్నరు. మూడు కార్పొరేషన్‌లలో బీజేపీని గెలిపించండి. లేదంటే నగరం అభివృద్ధి జరగదు. హైదరాబాద్ మేయర్‌గా బీజేపీ అభ్యర్థిని గెలిపించి అభివృద్ధిని చూడండి. అన్నీ స్కీమ్‌లు తెచ్చి నగరాన్ని అభివృద్ధి చేస్తాం. అన్ని శాఖలు మీ దగ్గరే పెట్టుకుంటే ఏం లాభం. ఎవరికైనా ఇచ్చేయండి. కనీసం శ్రద్ధ పెట్టి పని చేస్తారు. మూసీ ప్రక్షాళనకు మేం వ్యతిరేకం కాదు. అది జరగాల్సిందే. వాజ్‌పేయి సహకారంతోనే హైదరాబాద్ అభివృద్ధి జరిగింది. సైబర్ టవర్స్, గచ్చిబౌలి స్టేడియం వంటివి అప్పుడే ఏర్పడ్డాయి. ఇవన్నీ విషయాలు ప్రజల వద్దకు వెళ్లి చెప్పాలి. నిద్రాహారాలు లేకుండా పని చేద్దాం అని రాంచందర్‌రావు పిలుపునిచ్చారు.

**నన్ను తరిమికొట్టేవారు ఈ గడ్డమీద పుట్టలే: కిషన్‌రెడ్డి**
మెట్రోరైల్‌కి కేంద్రం నిధులు ఇచ్చింది. మెట్రోకి డబ్బులు ఇవ్వలేదని నిరూపిస్తూ మేం రాజీనామా చేస్తాం. హామీలు అమలు చేయని మీరు రాజీనామా చేస్తారా? నన్ను తరిమికొడతానని రేవంత్ అంటున్నారు. నేను బిఆర్ఎస్ కార్యకర్తని కాదు.. బీజేపీ కార్యకర్తని. నన్నుఅడ్డుకునే దమ్ము కాంగ్రెస్‌కు ఉందా? నన్ను తరిమికొట్టే వ్యక్తి ఈ గడ్డ మీద పుట్టలేదు. తెలంగాణ బిడ్డలకు కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచింది. ఎవరు రాజీనామా చేస్తారో రాహుల్, రేవంత్ చెప్పాలి. రేవంత్‌రెడ్డి ఆట మొదలు పెట్టారు. బీజేపీ 2028లో ఆట ముగిస్తుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే అని కిషన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు.

# స్కాములు, అక్రమాలు అధిష్ఠానానికి చెప్పినందుకే మీనాక్షిపై రేవంత్ దొంగ కేసు : కేటీఆర్



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14, తెలంగాణ డెస్క్ :
రేవంత్‌రెడ్డి సొంత పార్టీ నేతలనే వెన్నుపోటు పొడిచిన వ్యక్తని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. రేవంత్ అక్రమాలు, స్కాములను అధిష్టానంకు చెప్పినందుకే మీనాక్షి నటరాజన్‌పై రేవంత్ రెడ్డి దొంగ కేసు పెట్టిండని విమర్శించారు. తాను పెట్టిన దొంగ కేసును బీజేపీకి ఇచ్చి.. మీనాక్షికి పదవి రాకుండా చేసిండని మండిపడ్డారు. ప్రజాస్వామ్య దేశంలో హిట్లర్‌ను అని సీఎం ప్రకటించడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పాలన 'అట్టర్ ఫ్లాప్' సినిమానేనని, ఇంటర్వెల్‌కే అట్టర్ ఫ్లాప్ అయిన పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదంటూ విమర్శలు గుప్పించారు. సగం పాలనా కాలం హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

సొంత పార్టీ నేతలనే వెన్నుపోటు పొడిచిన వ్యక్తి
రేవంత్ రెడ్డి చేస్తున్న నీచ రాజకీయాలను ప్రస్తావిస్తూ, ఆయన సొంత పార్టీ నేతలనే వెన్నుపోటు పొడిచిన వ్యక్తి అని కేటీఆర్ విమర్శించారు. మీనాక్షి నటరాజన్‌కు టిక్కెట్ రాకుండా అడ్డుకోవడమే కాకుండా, తప్పుడు కేసులు పెట్టించడం రేవంత్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు నిదర్శనమన్నారు. రేవంత్ రెడ్డి సొంత పార్టీ వాళ్లనే వెన్నుపోటు పొడిచారన్నారన్నారు. కాంగ్రెస్‌లో ఉన్న కొంత మంది వ్యక్తుల్లో మీనాక్షి నటరాజన్ నిజాయితీగల మనిషి.. రాహుల్ గాంధీకి నమ్మిన బంటు అన్న కేటీఆర్.. ఆమెపై రేవంత్ రెడ్డి కుట్ర చేశారని ఆరోపించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి భూములు, కాంట్రాక్టులు అమ్ముకుంటున్నాడు, అడ్డగోలు అవినీతి చేస్తున్నాడని మీనాక్షి నటరాజ్ రాహుల్ గాంధీకి చెప్పినందుకే రేవంత్ పగపట్టారన్నారన్నారు. అందుకే మీనాక్షి నటరాజనం మీద రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో దొంగ కేసు పెట్టించారన్నారన్నారు.

దొంగ కేసు వివరాలు బీజేపీకి ఇచ్చి..
రేవంత్‌రెడ్డి చేసిన కుట్ర సమాచారం కూడా లేని ఆమె రాజ్యసభకు నామినేషన్ వేసిందని తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి తాను పెట్టిన దొంగ కేసు వివరాలు బీజేపీకి ఇచ్చారని ఆరోపించారు. ఇలా ప్రజలకే కాకుండా సొంత పార్టీ వాళ్లకి గుండు కొట్టి, శఠగోపం పెట్టిన దొంగ రేవంత్ రెడ్డి అని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజాస్వామ్య దేశంలో హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుంటున్నానని సీఎం ప్రకటించడం సిగ్గుచేటు అని ఆయన ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి పాలనను "అట్టర్ ఫ్లాప్"గా అభివర్ణించిన కేటీఆర్, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. సినిమా ట్రైలర్ చూడగానే హిట్ లేదా ఫ్లాప్ అని తెలిసినట్లే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటర్వెల్‌కే ఫ్లాప్ అని తేలిపోయిందని, ఈ రెండున్నర ఏళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు.. కాంగ్రెస్ పాలనకు మిగిలింద్ ఏండ్ కార్డే అన్నారు. అడ్డగోలుగా హామీలిచ్చిన అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. అందరినీ మోసం చేస్తున్నదన్నారు.

# ఆలేరులో నూతన ఎమ్మార్పియస్, ఎంఎస్పీ, ఎమ్మెసేఫ్ కమిటీలు ఎన్నిక....

**మొదటి వార్డు కౌన్సిలర్ పాకాల మౌనిక హారీష్ లకు సన్మానం....**

**విజ్ఞానం, నైపుణ్యం, సృజనాత్మకత మాదిగల ఆయుధాలు కావాలి.....**

**అత్యధిక జనాభా ఉన్న మాదిగలు అన్ని రంగాల్లో ప్రథమ స్థాయికి చేరుకోవాలి....**

**జులై 7న మాదిగల (ఎంఆర్పిఎస్) జెండా పండుగను విజయవంతం చేయాలి.....**

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు - ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : తరతరాలుగా విద్యాపరంగా, సామాజికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా తీవ్రంగా వెనకబాటుతనానికి గురైన మాదిగ ప్రజలు విజ్ఞానం, నైపుణ్యం, సృజనాత్మకతలను ఆయుధాలుగా చేసుకొని అన్ని రంగాల్లో ఎదగడానికి నడుం బిగించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మున్సిపాలిటీ కేంద్రం మెదటి వార్డులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగల చైతన్య సమావేశం పుల్లూరి రవి మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆలేరు మున్సిపాలిటీ పరిధి మొదటి వార్డులో నూతన ఎమ్మార్పియస్, ఎంఎస్పీ, ఎమ్మెస్సేఫ్ కమిటీ లను ఎన్నుకోవడం జరిగింది.
అనంతరం ఇటీవల ఆలేరు మున్సిపాలిటీ మొదటి వార్డు జనరల్ స్థానం లో గెలుపొందిన కౌన్సిలర్ పాకాల మౌనిక హారీష్ లను



ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ మూడు దశాబ్దాల పాటు రాజీ లేని పోరాటం చేసి ' పద్మశ్రీ ' మందకృష్ణ మాదిగ గారు మాదిగ జాతికి ఎస్సీ వర్గీకరణను సాధించి పెట్టాడని అన్నారు . ఎస్సీ వర్గీకరణ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు అందుతున్న 9 శాతం రిజర్వేషన్లను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకొని విద్యా , ఉద్యోగాలలో రాణించాలని అన్నారు. మాదిగల్లో అక్షరాస్యత తక్కువగా ఉన్నందున ఇకపై ఎవరు చదువులకు దూరం కావద్దని అన్ని మార్గాలను ఉపయోగించుకొని ప్రాథమిక విద్యా, మాధ్యమిక విద్య, ఉన్నత విద్యలో ముందుకు సాగాలని అన్నారు. వివిధ కారణాలవల్ల చదువులకు దూరమైన విద్యార్థిని విద్యార్థులు తక్షణమే బడి బాట పట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు విద్యా, ఉద్యోగ ,సామాజిక ,ఆర్థిక, వ్యాపార , రాజకీయ మొదలగు రంగాల్లో ప్రథమ స్థాయిలోకి చేరుకోవడానికి ఇప్పటినుండి తీవ్రంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయించిన సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వేలో తెలంగాణలో అత్యధిక పేదరికం కలిగి ఉన్న కులంగా మాదిగలే ఉన్నారని తేలిందని, అలాగే భూమిలేని వారిలో , ఆస్తులు లేని వారిలో, మరియు రోజువారి కూలి పని చేసుకుంటున్న వారిలో మాదిగలే



మొదటి స్థానంలో ఉన్నారని స్పష్టంగా బయటపడిందని అన్నారు. అందువల్ల పేదరికం, వెనుకబాటుతనం, నిరక్షరాస్యతను తొలగించుకోవడం కోసం, సామాజిక అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా మాదిగ జాతి ఐక్యమత్యంతో ముందుకు సాగాలని అన్నారు. అందులో భాగంగా మందకృష్ణ మాదిగ గారు నడుపుతున్న ప్రతి పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాదిగ జాతి కోసం మొదలైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం 32వ వసంతంలోకి చేరుకుంటున్న సందర్భంగా జులై 7న మాదిగల జెండా పండుగగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేసి సంబరాలను అంబరాన్ని అంటే విధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఆలేరు మండల అధ్యక్షులు కందుల నర్సింగ్ రావు మాదిగ,పాకాల హారీష్ మాదిగ, పుల్లూరి రవి మాదిగ,వి ఎచ్ పియస్ మండల అధ్యక్షులు జాలపు సిద్దా రెడ్డి,బిచ్చల రాము మాదిగ,పాకాల ఉపేందర్ మాదిగ,దండెం సాయిబాబా మాదిగ,బిచ్చల లక్ష్మణ్ మాదిగ,ముక్క స్వామి మాదిగ,పాకాల శివగణేష్ మాదిగ, బిచ్చుల యస్వంత్ మాదిగ,పుల్లూరి మనోజ్ మాదిగ,రొడ్డ సాయికిరణ్ మాదిగ,పాకాల హరివర్ధన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు మున్సిపాలిటి
మొదటి వార్డు నూతన ఎమ్మార్పియస్ కమిటీ
గౌరవ అధ్యక్షులు : పాకాల హారీష్ మాదిగ,
అధ్యక్షులు : పుల్లూరి రవి మాదిగ
ప్రధాన కార్యదర్శి : పాకాల ఉపేందర్ మాదిగ,
అధికార ప్రతినిధి : బిచ్చల రాము మాదిగ,
కార్యదర్శి : పాకాల శ్రీకాంత్ మాదిగ
కార్యవర్గ సభ్యులు :దండెం సాయిబాబా మాదిగ, రొడ్డ శ్రీ చరణ్ మాదిగ,బిచ్చల లక్ష్మణ్ మాదిగ, ఉపేందర్ మాదిగ,రాములు మాదిగ లు

ఆలేరు మున్సిపాలిటి
మొదటి వార్డు నూతన ఎంఎస్పీ కమిటీ
అధ్యక్షులు : పాకాల ఉపేందర్ మాదిగ,
ప్రధాన కార్యదర్శి : ముక్క స్వామి మాదిగ,
అధికార ప్రతినిధి : రామగాల్ల బాస్కర్ మాదిగ,
కార్యదర్శి : దండెం శ్రీనివాస్ మాదిగ
కార్యవర్గ సభ్యులు : తాండ్రా నరేందర్ మాదిగ, ఖాతా దేవేందర్ మాదిగ లు

ఆలేరు మున్సిపాలిటి
మొదటి వార్డు నూతన ఎమ్మెస్సేఫ్ కమిటీ
అధ్యక్షులు : పాకాల శివగణేష్ మాదిగ,
ప్రధాన కార్యదర్శి : బిచ్చల యశ్వంత్ మాదిగ,
అధికార ప్రతినిధి : పుల్లూరి మనోజ్ మాదిగ,
కార్యదర్శి : పాకాల అఖిల్ మాదిగ
కార్యవర్గ సభ్యులు : పాకాల వినయ్ మాదిగ,రొడ్డ సాయి కిరణ్ మాదిగ,పాకాల హరివర్ధన్ మాదిగ లు ఎన్నికయ్యారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.